ONE click
ePaper
www.shanmukhavelugu.com

RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 223
ఆదివారం 23 ఆగస్టు 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

## ఏపీలో నిరుద్యోగులకు శుభవార్త.. 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ వచ్చేసింది!

విడుదలైన ఏపీ జాబ్ క్యాలెండర్
4 దశల్లో 10,060 ఉద్యోగాల భర్తీ
సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో వరుసగా నోటిఫికేషన్లు
ఉన్నత విద్యాశాఖలో ఇప్పటికే 1,500 పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభం

▶2లో



## దౌత్యనీతి అంటే టీ20లే కాదు.. టెస్టులూ ఉంటాయి



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 22)
దౌత్యం, భౌగోళిక రాజకీయాలను ఎల్లప్పుడూ త్వరిత ఫలితాల దృష్టితో అంచనా వేయలేమని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ (గ్రా జీఖుఅంఫ్లుఅఝితీ) పేర్కొన్నారు. కొన్ని అంతర్జాతీయ సవాళ్లకు సహనం, దీర్ఘకాలిక నిబద్ధత అవసరమని చెప్పారు. 'ఎకనామిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరమ్'ను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రస్తుత దౌత్యనీతి 'టీ20 క్రికెట్'ను పోలి ఉందా? అనే ప్రశ్నకు ఆయన ఈమేరకు స్పందించారు."అంతర్జాతీయ సంబంధాలు సుదీర్ఘమైన, అనిశ్చిత ప్రక్రియలతో కూడుకున్నవి. భౌగోళిక రాజకీయ సమస్యలకు ప్రభుత్వాలు, మీడియా త్వరితగతిన పరిష్కారాలు కోరుకుంటాయి. కానీ వీటి పరిష్కారం సుదీర్ఘకాలంలో రూపుదిద్దుకుంటుంది. అదే సమయంలో టీ20 మాదిరి.. మీడియాకు స్వల్పకాలిక పరిణామాలను అందించాల్సిన అవసరం ఉంది. అయితే, వాస్తవ ప్రపంచంలో టెస్ట్ మ్యాచ్‌లూ ఉంటాయి. వాటి ఫలితాలు తక్కువ సమయంలో తేలిపోయేవి కావు. పశ్చిమాసియా యుద్ధం ఒక టీ20 మ్యాచ్‌లా ఉంటుందని అంతా భావించారు. కానీ అది ఏకంగా టెస్ట్ సిరీస్, అంతకంటే ఎక్కువ కాలం సాగే ప్రక్రియగా మారింది" అని పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టుల వద్ద 'బోర్డింగ్ పాస్'.. కేంద్రం కీలక ▶2లో

# వెలిగొండ నిర్వాసితులకు రూ.250 కోట్ల పరిహారం..

## ఆగస్టు 31న ప్రాజెక్టు ప్రారంభం

- వెలిగొండ నిర్వాసితులకు మూడో విడతగా రూ.250 కోట్ల పరిహారం పంపిణీ
- ఆగస్టు 31న ప్రాజెక్టు తొలిదశను ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటన
- గత ప్రభుత్వం వల్లే ప్రాజెక్టు పూర్తి చేయడంలో జాప్యం జరిగిందన్న ముఖ్యమంత్రి
- ఐదు నదుల అనుసంధానంతో దేశంలో నీటి భద్రత సాధ్యమని వెల్లడి
- మార్కాపురంలో హార్టికల్చర్ హబ్ ఏర్పాటుకు సెప్టెంబర్‌లో శంకుస్థాపన



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 22)
దశాబ్దాల నాటి వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు అండగా నిలుస్తూ కూటమి ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. సీఎం చంద్రబాబు నాయుడు మూడో విడత పునరావాస, పునర్నిర్మాణ (ఆర్ అండ్ ఆర్) ప్యాకేజీ కింద రూ.250 కోట్ల చెక్కును నిర్వాసిత కుటుంబాలకు అందించారు. ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టు తొలి దశను ప్రారంభించనున్నట్లు ఈ సందర్భంగా ఆయన చారిత్రక ప్రకటన చేశారు. దీంతో ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంత ప్రజల 30 ఏళ్ల కల సాకారం కానుంది.ఇప్పటికే రెండు విడతల్లో పరిహారం అందించిన ప్రభుత్వం, తాజాగా మూడో విడతలో 2,027 కుటుంబాలకు రూ.250 కోట్లు పంపిణీ చేసింది. దీంతో ఇప్పటివరకు మొత్తం 6,206 నిర్వాసిత కుటుంబాలకు రూ.768 కోట్ల మేర పరిహారం అందినట్లయింది. ప్రాజెక్టుకు సంబంధించి ఆర్ అండ్ ఆర్ పనులు 85 శాతం పూర్తయ్యాయని ▶2లో

## జగన్‌వి గంజాయి బ్యాచ్ మీటింగ్‌లు: వర్ల రామయ్య

మెగా డీఎస్సీపై జగన్ ఆరోపణలు పూర్తిగా అవాస్తవమన్న వర్ల



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 22)
మెగా డీఎస్సీ నియామక ప్రక్రియలో అవకతవకలు జరిగాయంటూ వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలను టీడీపీ ఎమ్మెల్సీ వర్ల రామయ్య తీవ్రంగా ఖండించారు. ఇవన్నీ పచ్చి అబద్ధాలని మండిపడిన ఆయన, దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని జగన్‌కు సవాల్ విసిరారు. శనివారం కృష్ణా జిల్లా గుడివాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.
మెగా డీఎస్సీ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా ▶2లో

## నోరు తెరిస్తే అబద్ధాలు.. అడుగు వేస్తే అరాచకం: జగన్ పై మంత్రి పార్థసారథి ఫైర్

డీఎస్సీపై జగన్ అబద్ధాలు.. ఏపీపీఎస్సీ స్కాంను కప్పిపుచ్చేందుకేనని మంత్రి విమర్శలు
వైసీపీ హయాంలో ప్లంబర్లు, కూలీలతో గ్రూప్-1 పేపర్లు దిద్దించారని ఆరోపణ
ఏపీపీఎస్సీ స్కాంపై సిట్ నివేదికపై బహిరంగ చర్చకు రావాలని జగన్‌కు సవాల్
అసెంబ్లీకి రాకుండా జగన్ పారిపోతున్నారని ఎద్దేవా
యువతకు ఉద్యోగాలివ్వడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టీకరణ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 22)
వైసీపీ అధ్యక్షుడు జగన్ నోరు తెరిస్తే అబద్ధాలు, అడుగు వేస్తే అరాచకం తప్ప మరొకటి ఉండదని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏపీపీఎస్సీని భ్రష్టుపట్టించిన ఘోరాలను కప్పిపుచ్చుకోవడానికే, నేడు అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్న మెగా డీఎస్సీపై జగన్, ఆయన పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.
గత ప్రభుత్వంలో జరిగిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 కుంభకోణంపై హైకోర్టు నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం ▶2లో

## సంస్కరణలు పూర్తయ్యాయి.. ఇక 100 శాతం ఫలితాలే లక్ష్యం


విజయనగరం దాసన్నపేటలో క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశం
హాజరైన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
ప్రతినెలా క్లస్టర్ స్కూల్ సమావేశాలకు హాజరవుతానని మంత్రి హామీ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 22)
రాష్ట్ర విద్యా వ్యవస్థలో సంస్కరణల శకం పూర్తయిందని, ఇకపై నూరు శాతం ఫలితాలు సాధించడమే అందరి లక్ష్యం కావాలని విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. విజయనగరం దాసన్నపేటలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జరిగిన క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ▶2లో

## సంస్కరణలకు కట్టుబడి ఉన్నాం

దేశంలో రాజకీయ స్థిరత్వం ఉంది
ప్రధాని మోదీ ఉద్ఘాటన




(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 22)
దేశాభివృద్ధిని పరుగులు పెట్టించేలా అన్ని రంగాల్లో సంస్కరణలు తీసుకొచ్చేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. దేశంలో రాజకీయ స్థిరత్వం ఉందని పేర్కొన్నారు. వృద్ధి, ఆశల ప్రకాశవంతమైన కేంద్రంగా భారత్‌ను ప్రపంచం చూస్తోందన్నారు. దిల్లీలో శుక్రవారం 'ఎకనామిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరమ్'ను ఉద్దేశించి మోదీ ప్రసంగించారు. సంస్కరణల విషయంలో తమ ఎన్డీయే సర్కారుకు స్పష్టమైన రోడ్‌మ్యాప్ ఉందని, పరిపాలనపై తాము బలంగా దృష్టిపెట్టామని పేర్కొన్నారు. వృద్ధి వేగాన్ని కొనసాగించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు ▶2లో

## డీఎస్సీలో అవకతవకలు జరగలేదు.. జరగనివ్వను: సీఎం చంద్రబాబు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 22)
మెగా డీఎస్సీలో ఎలాంటి అవకతవకలు జరగలేదని సీఎం చంద్రబాబు మరోసారి తేల్చి చెప్పారు. అన్ని ఉద్యోగాల్లో చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారమే క్రీడా కోటా అమలు చేశామన్నారు. ఉపాధ్యాయులను అగౌరవపరిచే కుట్రకు వైకాపా తెరలేపిందని మండిపడ్డారు. వైకాపా హయాంలో గ్రూప్ 1 నియామకాల్లో అవకతవకలకు పాల్పడి.. ఏపీపీఎస్సీని అస్తవ్యస్తం చేశారన్నారు. అనకాపల్లి జిల్లా కె.కోటపాడు మండలం ఎ.కోడూరులో నిర్వహించిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో



చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు."మెగా డీఎస్సీ ద్వారా మేం ఉద్యోగాలిస్తే.. 350 పిటిషన్లు వేశారు. ఎక్కడ నాకు పేరు వస్తుందోనన్న అసూయతో కుట్రలు చేశారు. దుష్ప్రచారాలు చేసి అడ్డుకోవాలని ప్రయత్నించారు. డీఎస్సీలో అవకతవకలు జరగలేదు. జరగనివ్వను. మెరిట్‌పైనే పోస్టులు ఇచ్చిన సంప్రదాయం మాది. ▶2లో

## గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ కోసం విస్తృత గాలింపు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 22)
సముద్రంలో గల్లంతైన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు గ్రామానికి చెందిన ఏడుగురు మత్స్యకారుల ఆచూకీ కోసం భారత తీరరక్షక దళం విస్తృతంగా గాలిస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. కోస్ట్‌గార్డ్ అసిస్టెంట్ కమాండింగ్ అధికారి రంజిత్‌కుమార్‌తో శుక్రవారం ఆయన మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. 'ప్రస్తుతం ఐదు బోట్లు, రెండు డోర్నియర్ విమానాలు, ఒక హెలికాప్టర్‌తో గాలిస్తున్నారు. మత్స్యకారుల బోటుకు సంబంధించిన సమాచారాన్ని మయన్మార్, పోర్ట్‌బ్లెయిర్‌తో పాటు బంగ్లాదేశ్ సరిహద్దు తీరంలోని అధికారులకు కూడా చేరవేశాం. సెర్చ్ ఆపరేషన్‌లో విరామం ఉండబోదు' అని రంజిత్‌కుమార్ తెలిపినట్లు మంత్రి వెల్లడించారు. మత్స్యకారుల్ని సురక్షితంగా తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కోస్ట్‌గార్డ్, నేవీతో నిరంతరం సమన్వయం చేసుకుంటోందని.. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ నెల 3న సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులు.. 13న తిరిగి ఒడ్డుకు చేరుకోవాల్సి ఉంది. వారు తిరిగి రాకపోవడంతో 17వ తేదీ వరకు వేచి చూసిన కుటుంబీకులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. నాటి నుంచి గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.మత్స్యకారుల ఆచూకీ కోసం సరిహద్దు దేశాల సముద్ర జలాల్లో కూడా గాలింపు చర్యలు చేపట్టాలని కేంద్ర హోం శాఖను సీఎం చంద్రబాబు కోరారని మత్స్యశాఖ కమిషనర్ రామ్‌శంకర్ నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు.

## వెలిగొండ నిర్వాసితులకు రూ.250 కోట్ల పరిహారం..

అధికారులు తెలిపారు. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి నిర్వాసితులకు న్యాయం చేయడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఈ చర్యలు స్పష్టం చేస్తున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. అసాధ్యమనుకున్న ప్రాజెక్టును సుసాధ్యం చేసి చూపిస్తున్నామన్నారు. “1996లో నేను శిలాఫలకం వేసిన ఈ ప్రాజెక్టును 2026లో ప్రారంభించుకోవడం నా అదృష్టం. గత రెండేళ్లలో రూ.2,250 కోట్లు ఖర్చు చేసి పనులను వేగవంతం చేశాం. ఎన్టీఆర్ ప్రారంభించిన అనేక ప్రాజెక్టులను పూర్తి చేసే అవకాశం నాకు దక్కింది” అని ఆయన గుర్తు చేసుకున్నారు.ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో 50 శాతం లోటు వర్షపాతం ఉందని, శ్రీశైలం, నాగార్జున సాగర్‌లకు నీళ్లు రాని క్లిష్ట పరిస్థితుల్లోనూ వెలిగొండకు నీరివ్వాలనే సంకల్పంతో పనిచేస్తున్నామని చంద్రబాబు వివరించారు. “2019లో మేం అధికారంలోకి వచ్చి ఉంటే 2021 నాటికే ఈ ప్రాజెక్టు పూర్తయ్యేది. గత ప్రభుత్వ నిర్లక్ష్యం, డ్రామాల వల్లే ఇంత జాప్యం జరిగింది” అని ఆయన విమర్శించారు.పోలవరం పూర్తి చేసి కృష్ణా డెల్టాకు నీరందించి, శ్రీశైలంలో నీటిని పొదుపు చేయడం ద్వారా ప్రకాశం, నెల్లూరు, కడప, రాయలసీమ ప్రాంతాలకు నీరివ్వవచ్చని సీఎం తెలిపారు. దేశంలో నీటి భద్రత సాధించేందుకు గంగా–గోదావరి–కావేరి నదుల అనుసంధానం చేయాలని సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదించినట్లు వెల్లడించారు. ఈ ఐదు నదుల అనుసంధానంతో నాలుగు రాష్ట్రాల నీటి సమస్యలు తీరతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

స్థానిక అభివృద్ధిపైనా చంద్రబాబు పలు హామీలిచ్చారు. మార్కాపురం జిల్లాలో జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతీ ఇంటికి కుళాయి నీరు అందిస్తామని, పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. సెప్టెంబరులో హార్టికల్చర్ హబ్‌కు శంకుస్థాపన చేస్తామన్నారు. గత పాలకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దెబ్బతీసినా, ‘సూపర్ సిక్స్’ వంటి పథకాలను అమలు చేస్తూనే, అభివృద్ధి, ప్రాజెక్టుల పూర్తికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మంచి చేసే ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తించాలని ఆయన కోరారు.

## దౌత్యనీతి అంటే టీ20లే కాదు.. టెస్టులూ ఉంటాయి

నిర్ణయంభౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, సరఫరా గొలుసు సమస్యలు, మార్కెట్ అంతరాయాలతో కూడిన నేటి అనిశ్చిత ప్రపంచంలో వ్యాపార సంస్థలు, ప్రభుత్వాల కోసం జైశంకర్ నాలుగు సూత్రాలను సూచించారు.అంతరాయాల నుంచి తమను తాము కాపాడుకోవడం వ్యాపార సంస్థలు, ప్రభుత్వాల ప్రాధాన్య అంశంగా ఉండాలని చెప్పారు. ‘డి–రిస్కింగ్’ తన అతి పెద్ద మంత్రమని పేర్కొన్నారు.ఎక్కువ మంది భాగస్వాములు, అధిక సంఖ్యలో సరఫరా వనరులపై ఆధారపడాలని సూచించారు. ఎన్ని ఎక్కువ ఆప్షన్లు ఉంటే అంత సురక్షితంగా ఉంటారని తెలిపారు.ప్రపంచ మార్కెట్లు తరచూ భౌగోళిక రాజకీయాల వల్ల ప్రభావితమవుతాయనే విషయాన్ని అంగీకరించాలన్నారు. ఇంధనం, ఎరువులు, రవాణా వంటివి దీనికి ఉదాహరణలని తెలిపారు.అంతరాయాలు ఎప్పుడైనా కలగవచ్చని అంచనా వేసి.. ముందుగానే ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. వైవిధ్యం పాటించి, పెట్టుబడులకు భద్రత కల్పించుకోవాలని చెప్పారు.

## పీలో నిరుద్యోగులకు శుభవార్త.. 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ వచ్చేసింది!

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 22)

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. మొత్తం 10,060 పోస్టుల భర్తీకి సంబంధించిన వార్షిక జాబ్ క్యాలెండర్‌ను అధికారికంగా విడుదల చేసింది. ఈ మేరకు ఖాళీల భర్తీకి రాష్ట్ర ఆర్థిక శాఖ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, నియామక ప్రక్రియకు మార్గం సుగమమైంది.ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను ఒకేసారి కాకుండా,

## మొదటిపేజీ తరువాయి

ప్రణాళికాబద్ధంగా 4 దశల్లో భర్తీ చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఉద్యోగార్థులు సన్నద్ధమయ్యేందుకు వీలుగా నోటిఫికేషన్ల షెడ్యూల్‌ను కూడా ముందుగానే ప్రకటించింది. దీని ప్రకారం, ఉన్నత విద్యాశాఖ పరిధిలో ఇప్పటికే 1,500 పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభమైంది.మిగిలిన పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్లను సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో విడుదల చేయనున్నారు. సెప్టెంబర్ 15న 3,231 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేస్తారు. ఆ తర్వాత అక్టోబర్ 15న రెండు వేర్వేరు నోటిఫికేషన్ల ద్వారా మొత్తం 5,306 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇందులో భాగంగా ఒక నోటిఫికేషన్‌లో 2,311 పోస్టులు, మరో నోటిఫికేషన్‌లో 2,995 పోస్టులు ఉంటాయి.

దశలవారీగా నోటిఫికేషన్లు విడుదల చేసి, అక్టోబర్ మధ్య నాటికి మొత్తం 10,060 పోస్టుల నియామక ప్రక్రియను ప్రారంభించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్యాలెండర్‌కు అనుగుణంగా అభ్యర్థులు సన్నద్ధం కావాలని అధికారులు సూచిస్తున్నారు.

## జగన్‌వి గంజాయి బ్యాచ్ మీటింగ్‌లు: వర్ల రామయ్య

జరిగిందని సీనియర్ ఐఏఎస్ అధికారులు ఆధారాలతో సహా వివరించినప్పటికీ, వైఎస్సార్‌సీపీ నేతలు ఉద్దేశపూర్వకంగా బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియలో అవకతవకలు జరిగాయంటూ ఆ పార్టీ నేతలు దాఖలు చేసిన 341 పిటిషన్లను హైకోర్టు కొట్టివేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. అధికారుల ద్వారా సందేహాలను నివృత్తి చేసుకోకుండా, ప్రజలను తప్పుదోవ పట్టించడమే లక్ష్యంగా జగన్ వ్యవహరిస్తున్నారని విమర్శించారు.“చర్చకు రండి లేదా అసెంబ్లీకి వచ్చి మీ సందేహాలు తీర్చుకోండి.. మేం సమాధానం చెబుతాం” అంటూ గతంలో నారా లోకేశ్ విసిరిన సవాల్‌ను ప్రస్తావిస్తూ రామయ్య మరోసారి జగన్‌ను నిలదీశారు. జగన్‌ను కౌరవులతో పోల్చిన ఆయన.. సొంత తల్లి, చెల్లి కూడా ప్రస్తుతం ఆయనకు మద్దతుగా లేరని ఘాటు వ్యాఖ్యలు చేశారు. జగన్ నిర్వహిస్తున్న ‘జెన్–జీ’ సమావేశాలకు హాజరవుతున్నది ‘గంజాయి బ్యాచ్’ అని, అసలైన యువత లోకేశ్ వెంటే ఉందన్నారు. జగన్ హయాంలో గ్రూప్–1 పరీక్షల్లో జరిగిన అవకతవకలపై సిట్ నివేదికను ప్రస్తావిస్తూ, ఆయన విలువల్లేని రాజకీయాలు పతనానికి దారితీస్తాయని హెచ్చరించారు.

## నోరు తెరిస్తే అబద్ధాలు.. అడుగు వేస్తే అరాచకం: జగన్ పై మంత్రి పార్థసారథి ఫైర్

(సిట్) సమర్పించిన నివేదికపై బహిరంగ చర్చకు వైసీపీ నేతలు సిద్ధమా అని మంత్రి సవాల్ విసిరారు. “నాడు గొడ్డలిపోటును గుండెపోటుగా చిత్రీకరించినట్లే, నేడు ఏపీపీఎస్సీ స్కామ్‌ను కప్పిపుచ్చుకోవడానికి మెగా డీఎస్సీపై బురదజల్లడం జగన్ దిగజారుడుతనానికి నిదర్శనం. కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న డీఎస్సీపై వైసీపీ నేతలు 300 కేసులు వేయగా, వాటి వెనుక కుట్ర ఉందని న్యాయస్థానమే అభిప్రాయపడింది” అని పార్థసారథి గుర్తుచేశారు.వైసీపీ హయాంలో నిబంధనలకు విరుద్ధంగా గ్రూప్–1 పరీక్షా పత్రాలను స్ట్రాంగ్ రూమ్‌లో కాకుండా, ప్రైవేట్ రిసార్టుకు తరలించి తమకు అనుకూలమైన వారితో మూల్యాంకనం చేయించారని మంత్రి ఆరోపించారు. “ప్లంబర్లు, కార్పెంటర్లు, రోజువారీ కూలీలు, పరీక్ష రాసిన వారి కుటుంబ సభ్యులతోనే పేపర్లు దిద్దించినట్లు సిట్ నివేదికలోనే బట్టబయలైంది. జవాబు పత్రాల్లో విచ్చలవిడిగా వైట్నర్ వాడటం, డూప్లికేట్ ఓఎంఆర్ షీట్లు సృష్టించడం ద్వారా అర్హులైన పేద విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేశారు” అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎఫ్ఎస్ఎల్ ఫోరెన్సిక్ నివేదిక ప్రకారం ఎంపికైన 165 మంది అభ్యర్థుల్లో 95 శాతం మంది పేపర్లలో తీవ్ర అవకతవకలు జరిగాయని, 89 పత్రాల్లో ఎగ్జామినర్ సంతకాలు కూడా సరిపోలలేదని ఆయన వివరించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి సంతకంతోనే 16,347 ఉద్యోగాలతో మెగా డీఎస్సీకి శ్రీకారం చుట్టారని పార్థసారథి తెలిపారు. పెట్టుబడులు ఆకర్షించి ప్రైవేట్ రంగంలో లక్షలాది ఉద్యోగాలు సృష్టిస్తూ, ఏటా పారదర్శకంగా జాబ్ క్యాలెండర్ అమలు చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఐదేళ్లలో చేసిన పాపాలు ఎక్కడ బయటపడతాయోనన్న భయంతోనే 11 మంది ఎమ్మెల్యేలున్నా జగన్ అసెంబ్లీకి రాకుండా పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. నాడు ఒక్కరైనా లోక్ సత్తా జయప్రకాశ్ నారాయణ, బీజేపీ కిషన్ రెడ్డి అసెంబ్లీలో ఒంటరి పోరాటం చేశారని గుర్తుచేశారు. చంద్రబాబు నాయకత్వంలో యువత భవిష్యత్తు, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన పునరుద్ఘాటించారు.

## సంస్కరణలు పూర్తయ్యాయి.. ఇక 100 శాతం ఫలితాలే లక్ష్యం

రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ప్రజాప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు పూర్తయ్యాయని, ఇప్పుడు పూర్తిగా అభ్యసన ఫలితాలపైనే దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు.

గత ఏడాది సంస్కరణల ఫలితంగా అద్భుతమైన ఫలితాలు వచ్చాయని, అయితే ఇది తొలిమెట్టు మాత్రమేనని లోకేశ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ఫలితాలతో సంతృప్తిగా లేరని, నూరు శాతం ఫలితాలనే ఆశిస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయుల క్షేత్రస్థాయి సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు ఇకపై ప్రతినెలా ఒక క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశానికి హాజరవుతానని హామీ ఇచ్చారు. విద్యార్థుల్లో ఒత్తిడి లేని విధంగా వినూత్న పద్ధతుల్లో మెళకువలు నేర్పాలని సూచించారు.

యువగళం పాదయాత్ర సమయంలో కర్నూలు జిల్లాలో వలస కుటుంబాలను, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను చూసి చలించిపోయానని, అప్పుడే విద్యారంగంలో సంస్కరణలు తేవాలని నిర్ణయించుకున్నానని లోకేశ్ గుర్తుచేసుకున్నారు. విద్యాశాఖ ఎంతో సవాలుతో కూడుకున్నదైనా, సమాజంలో మార్పు విద్య ద్వారానే సాధ్యమని తాను నమ్ముతానని పేర్కొన్నారు.విద్యామంత్రిగా బాధ్యతలు చేపట్టాక 10 వేల పాఠశాలల్లో ‘వన్ క్లాస్ వన్ టీచర్’ విధానం తెచ్చామని, డీఎస్సీ ద్వారా 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామని వివరించారు. ఈ ఏడాది మరో డీఎస్సీ ద్వారా అదనంగా 3 వేల పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించారు. ప్రతి శనివారం ‘నో బ్యాగ్ డే’గా ప్రకటించడం, ఉత్తమ ఉపాధ్యాయులను శిక్షణ కోసం సింగపూర్, ఫిన్లాండ్ వంటి దేశాలకు పంపడం వంటివి చేపట్టామన్నారు.మారుతున్న కాలానికి అనుగుణంగా పిల్లల ఆలోచనా విధానం కూడా మారుతోందని, వారిని అర్థం చేసుకుని బోధనా పద్ధతుల్లో మార్పులు తీసుకురావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ నేపథ్యంలో నైతిక విలువల ఆవశ్యకతను గుర్తించి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావు గారి ద్వారా ప్రత్యేక పాఠ్యాంశాలు రూపొందించినట్లు తెలిపారు. ఉపాధ్యాయులపై బోధనేతర భారాన్ని పూర్తిగా తగ్గించామని, వారికి అండగా తాను ఉంటానని భరోసా ఇచ్చారు. రాబోయే ఐదేళ్లలో దేశంలోని ఇతర రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా అత్యుత్తమ విద్యావిధానాన్ని రూపొందించడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరక్టర్ బి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## సంస్కరణలకు కట్టుబడి ఉన్నాం

తెలిపారు. గత ప్రభుత్వాల విధానాల వల్ల ప్రజలు కనీస అవసరాలూ తీరక ఎంతగానో ఇబ్బంది పడ్డారని మోదీ అన్నారు. ఒకప్పటి ‘ఉత్పత్తి ఆధారిత శిక్ష (పీఎల్‌పీ)’ విధానం నుంచి దూరంగా జరిగి.. ‘ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలు (పీఎల్ఐ)’ అనే విధానానికి దేశం ప్రస్తుతం చేరువైందని వ్యాఖ్యానించారు. ప్రపంచంలోకెల్లా అత్యంత చౌకగా డేటా భారత్‌లోనే అందుబాటులో ఉందన్నారు. అతి తక్కువ ధరలో, అత్యుత్తమ మొబైల్ ఫోన్లు ఇక్కడే తయారవుతున్నాయని చెప్పారు.

## డీఎస్సీలో అవకతవకలు జరగలేదు.. జరగనివ్వను: సీఎం చంద్రబాబు

మంచి పనులు చేయాలంటే రాజకీయాల్లోనూ ప్రక్షాళన అవసరం. ఎన్నికల్లో డబ్బు ప్రభావం లేకుండా చేయాలి. ఐదేళ్ల పాటు గొడ్డలి పార్టీ అరాచకాలను అందరూ చూశారు. విధ్వంసం, నేరాలు–ఘోరాలు నమ్ముకొని పనిచేసింది. నకిలీ మద్యం వల్ల 30వేల మంది చనిపోయిన పరిస్థితి. లక్షలాది మంది అనారోగ్యం బారినపడ్డారు. కలుషిత మద్యంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు” అని సీఎం మండిపడ్డారు.

## జోసఫ్‌పేట గ్రామసభలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

### విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించిన మైదుకూరు సిఐ రమణారెడ్డి

### శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం

### అపరిచిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని పిలుపు

(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, ఆగస్టు 22)

కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా శనివారం మైదుకూరు అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జోసఫ్‌పేట గ్రామంలో భారీ గ్రామసభ నిర్వహించారు. మైదుకూరు డిఎస్పీ జి రాజేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో మైదుకూరు అర్బన్ సిఐ రమణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రజలలో చైతన్యం నింపేలా విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మైదుకూరు అర్బన్ సిఐ మాట్లాడుతూ నియోజకవర్గంలో చట్టవ్యతిరేక, అక్రమ కార్యకలాపాలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని కరాఖండీగా స్పష్టం చేశారు. పేకాట, గంజాయి, అక్రమ మద్యం, నాటుసారా తయారీ లేదా విక్రయాలకు పాల్పడేవారిపై పోలీసు శాఖ తరఫున అత్యంత కఠినమైన చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన తీవ్రస్థాయిలో హెచ్చరించారు. సైబర్ నేరాలు, చీటింగ్, భూతగాదాలు, సోషల్ మీడియా వల్ల కలిగే అనర్థాలపై ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని సిఐ సూచించారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారుల రక్షణకు తమ శాఖ అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, పోక్సో చట్టం, బాల్యవివాహాల నిరోధక చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోరారు.

రాబోయే మున్సిపాలిటీ, సర్పంచ్ ఎన్నికల దృష్ట్యా మైదుకూరు పరిధిలో నేరస్థులు, రౌడీషీటర్ల కదలికలపై పోలీసు శాఖ నిరంతరం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిందని సిఐ రమణారెడ్డి తెలిపారు. ఎన్నికల వాతావరణంలో ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, ప్రశాంత వాతావరణాన్ని దెబ్బతీసేందుకు గొడవలు సృష్టించినా ఊపేక్షించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. నేరాల రహిత మైదుకూరు లక్ష్యంగా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని, ఈ యజ్ఞంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని సిఐ పిలుపునిచ్చారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఎదురైనా, అనుమానాస్పదంగా అపరిచిత వ్యక్తులు సంచరిస్తున్నట్లు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, ప్రజలందరూ సోదరభావంతో కలసిమెలసి జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ గ్రామసభలో అర్బన్ పోలీసు సిబ్బంది, స్థానిక నాయకులు, జోసఫ్‌పేట గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సిఐ రమణారెడ్డి అందించిన సూచనలను, అవగాహనను కొనియాడారు.






## అంగన్వాడీలకు రెండవ విడత ‘జ్ఞానధార’ శిక్షణ



(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 22)

అంగన్వాడీ కార్యకర్తల సామర్థ్యాలను పెంపొందించడంతో పాటు చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అంశాలపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న రెండవ విడత ‘జ్ఞానధార’ శిక్షణ కార్యక్రమాన్ని కంభం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం మండల విద్యాశాఖ అధికారి అబ్దుల్ సత్తార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ చిన్నారుల ప్రాథమిక దశలోనే వారి అభ్యసన సామర్థ్యాలను గుర్తించి, అవసరమైన సహాయాన్ని అందించడం ఎంతో ముఖ్యమన్నారు. ముఖ్యంగా సమ్మిళిత విద్య పై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి చిన్నారికి సమానమైన విద్యా అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ శిక్షణను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శిక్షణలో భాగంగా ప్రత్యేక అవసరాలు గల చిన్నారులను గుర్తించే విధానం, వివిధ రకాల వైకల్యాలు, వాటి లక్షణాలు, చిన్నారుల అవసరాలను అర్థం చేసుకోవడం, వారి స్థాయికి అనుగుణంగా బోధనా లక్ష్యాలను రూపొందించడం వంటి అంశాలపై అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ప్రత్యేక అవసరాలు గల చిన్నారులను ఇతర చిన్నారులతో సమానంగా విద్యా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాల్సిన అవసరాన్ని వివరించారు. చిన్నారుల్లో కనిపించే అభ్యసన సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి, తల్లిదండ్రులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని శిక్షణలో సూచించారు. చిన్నారుల శారీరక, మానసిక, సామాజిక, భాషా, అభ్యసన వికాసానికి అనుగుణంగా కార్యకలాపాలను రూపొందించడం పై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ ద్వారా అంగన్వాడీ కార్యకర్తలు ప్రత్యేక అవసరాలు గల చిన్నారుల పట్ల మరింత సున్నితంగా వ్యవహరించడంతో పాటు, వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చని ఎంఈవో తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్ వి గాలెమ్మ, రిసోర్స్ పర్సన్స్ గోపిశెట్టి శ్రీనివాసులు, వై వేణుగోపాలాచారి, డి రాజేష్, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


ప్రకాశం


మార్కాపురం


బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
23.08.26 ఆదివారం




## పొదిలిలో వైభవంగా శ్రీ సాయిరాం రెసిడెన్సి లాడ్జి ప్రారంభం

### రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన యువనేత కందుల విగ్నేష్‌రెడ్డి

### అత్యాధునిక వసతులతో అందుబాటులోకి వచ్చిన సాయిరాం రెసిడెన్సి

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 22)**

పొదిలి పట్టణ చరిత్రలోనే ఒక ప్రత్యేకమైన మైలురాయిగా, ప్రయాణికులకు అత్యుత్తమ సౌకర్యాలను అందించే లక్ష్యంతో నూతనంగా నిర్మించిన శ్రీ సాయిరాం రెసిడెన్సి లాడ్జి శనివారం ఘనంగా ప్రారంభమైంది. స్థానిక విశ్వనాథపురంలోని పాత కలశం టీ కొట్టు ఎదురుగా పట్టణంలోనే ప్రయాణానికి అత్యంత సౌకర్యవంతమైన ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఈ నూతన లాడ్జిని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తనయుడు, యువ నాయకుడు కందుల విగ్నేష్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పొదిలి టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు ఏటి కొండలు, శ్రీ లక్ష్మీనరసింహ మిల్క్ డైరీ డైరెక్టర్ దోర్నాల నరసారెడ్డి సంయుక్త నిర్వహణలో ఈ ప్రాజెక్టును పట్టణ ప్రజల ముందుకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్య అతిథి కందుల విగ్నేష్‌రెడ్డికి నిర్వాహకులు, స్థానిక నాయకులు పూలమాలలు వేసి, శాలువాతో అత్యంత ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఏటి కొండలు, దోర్నాల నరసారెడ్డి మాట్లాడుతూ పొదిలి పట్టణంలో ఎక్కడా లేని విధంగా అత్యంత విశాలవంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ లాడ్జిని తీర్చి దిద్దామని తెలిపారు. ప్రయాణికులు, సందర్శకుల భద్రత మరియు సౌకర్యమే ధ్యేయంగా ఆధునిక సౌకర్యాలు, విశాలమైన గదులు, అత్యుత్తమ సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు (తరువాయి 4లో...)

## వెలుగొండ నిరువస్తులకు మరో రూ.250 కోట్లు పరిహారం జమ

### మూడు దశబ్దల ఎదురుచూపులకు చెక్

### ఈ నెల 31న వెలుగొండ ద్వారా నీరు విడుదల చేయనున్న సీఎం చంద్రబాబు నాయుడు

### భూ నిర్వాసితులకు చెక్కు అందజేసిన ముఖ్యమంత్రి

### మొత్తం రూ.768 కోట్లు చెల్లించిన కూటమి ప్రభుత్వం

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 22)**

మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజల 30 ఏళ్ల కల సహకారం నెరవేరేలా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం ఉండవల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో వెలుగొండ నిర్వాసితులకు శనివారం మూడో విడతలో రూ.250 కోట్లు పరిహార చెక్కును నిర్వాసితులకు సీఎం అందజేశారు. దీంతో ఇప్పటివరకు 6206 నిర్వాసితుల కుటుంబాలకు రూ.678 ఓట్లను ప్రభుత్వము చెల్లించింది. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు, ఇళ్లు కోల్పోయి త్యాగాలు చేసిన నిర్వాసిత కుటుంబాలకు పరిహారం అన్నజేశారు. ఇప్పటి వరకూ వెలిగొండ నిర్వాసిత కుటుంబాలకు ప్రభుత్వం రూ.768 కోట్లను పరిహారంగా అందించింది. శనివారం 2027 కుటుంబాలకు పరిహారం అందించారు. కార్యక్రమంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మార్కాపురం జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తముల అశోక్‌రెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, లబ్ధిదారులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)



## గంజాయి రవాణా ఘటనలో సంతమాగులూరు ఎస్ఐ

### నాగమల్లేశ్వరరావు వీఆర్ కు

### మరో నలుగురు పోలీసు అధికారుల పై చర్యలు



**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఆగస్టు 22)**

శంఖవరప్పాడు వద్ద ఇద్దరు ఎస్ఐలు ప్రయాణిస్తున్న కారు ఆటోను ఢీకొన్న ఘటనలో కారులో గంజాయి, మద్యం సీసాలు లభించిన వ్యవహారంలో నలుగురు పోలీసు అధికారుల పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. సంతమాగులూరు ఎస్ఐ నాగమల్లేశ్వరరావును వీఆర్ కు పంపించగా, బల్లికురవ ఎస్ఐ నాగరాజుకు ఛార్జిమెమో జారీ చేశారు. పర్యవేక్షణ లోపం పై సంతమాగులూరు సీఐ శేషగిరిరావుకు ఛార్జిమెమో, దర్శి డీఎస్పీ బాలమురళీకృష్ణకు షోకాజ్ నోటీసు ఇచ్చారు. ఈ నెల 16న బల్లికురవ సమీపంలోని గంగమ్మ ఆలయం వద్ద విందుకు వెళ్లిన ఎస్ఐలు తిరిగి వస్తుండగా శంఖవరప్పాడు వద్ద బైకును తప్పించబోయి ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టారు. దీంతో ఆటో బోల్తాపడి ముగ్గురు గాయపడ్డారు. ఘటన అనంతరం స్థానికులు కారులో గంజాయి, మద్యం సీసాలు ఉన్నట్లు గుర్తించగా, ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఓ నిందితుడి నుంచి స్వాధీనం చేసుకున్న గంజాయిని ఎస్ఐ సొంత వాహనంలో తరలించడం, (తరువాయి 4లో...)

## పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

### దొంగతనాల కట్టడితో పాటు

### చోరీ సొత్తు రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలి

### రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామ, వార్డుల వారీగా క్షేత్రస్థాయిలో ముందస్తు ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలి

### జిల్లాలోని పోలీసు అధికారుల నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 22)**

జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలతో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నేరసమీక్షా సమావేశమం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ ముఖ్యంగా దర్యాప్తులో ఉన్న హత్య, పోక్సో, రేప్ కేసులు, ప్రాపర్టీ నేరాలు, మిస్సింగ్ కేసులు, రోడ్డు ప్రమాదాలు, పెండింగ్‌లో ఉన్న కేసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, పెండింగ్ ఎన్‌బిడబ్ల్యు పై సిసిటిఎన్ఎస్, రానున్న స్థానిక ఎన్నికలపై సమీక్షించారు. పోలీస్ స్టేషన్ల వారీగా కేసుల నమోదు, నిందితుల అరెస్టు, విచారణ,



4

## ఓటర్ జాబితా ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

### పెండింగ్ క్లైయిమ్‌లను త్వరగా పరిష్కరించాలని ఆదేశం

### ఓటర్ల సవరణలకు ప్రత్యేక క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 22)**

ఓటర్ల జాబితా సమగ్ర సవరణలో భాగంగా నిర్వహించిన 'స్పెషల్ క్యాంపెయిన్ డే' కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తర్లుపాడు (తరువాయి 4లో...)



## రీ సర్వే ప్రక్రియను గడువులోగా అధికారులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 22)**

రీ సర్వే ప్రక్రియను నిర్దేశించిన గడువులోగా అధికారులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఆదేశించారు. రెవెన్యూ అంశాలపై శనివారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. రీ సర్వే ప్రక్రియ దశలవారీగా నిర్వహిస్తున్నామని కలెక్టర్ చెప్పారు. 494 గ్రామాలలో రీ సర్వే చేయాల్సి ఉందన్నారు. 290 గ్రామాలలోని 4 లక్షల ఎకరాలలో రీ సర్వే సమర్థంగా, పూర్తిస్థాయిలో ముగించామన్నారు. వివిధ సాంకేతిక కారణాలతో ఐదవ విడతలో 5 గ్రామాలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఆరో విడతలో 36 గ్రామాలలో రీ సర్వే ప్రక్రియ జరుగుతోందన్నారు. కొన్ని గ్రామాలలో రీ సర్వే పూర్తి చేసినప్పటికీ వారికి పాస్ పుస్తకాలు జారీ చేయలేక పోయామన్నారు. ఎదురవుతున్న సాంకేతిక కారణాలపై నివేదిక సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. రీ సర్వే జరగకపోవడానికి ఎదురైన కారణాల పై స్పష్టమైన నివేదిక సమర్పించాలన్నారు. రీ సర్వే ప్రక్రియపై నమోదైన ప్రతి అర్జీని క్షుణ్ణంగా (తరువాయి 4లో...)

## పరిశుభ్రతతోనే గౌరవం, ప్రత్యేక గుర్తింపు

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 22)**

పరిశుభ్రతతోనే గౌరవం, ప్రత్యేక గుర్తింపు లభిస్తాయని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అన్నారు. 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా శనివారం చీమకుర్తి మండలంలోని ఆర్.ఎల్ పురం గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. పారిశుద్ధ్య కార్మికులతో కలిసి డ్రైనేజీలలో పూడికతీత పనులలో వారు పాల్గొని పరిశుభ్రత విషయంలో స్థానికులలో చైతన్యమునింపారు. పర్యా వరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరాన్ని తెలిపేలా గ్రామంలో మొక్కలు నాటారు. స్థానికంగా ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని కూడా వారు పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రత అనేది ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు. ముఖ్యంగా మైనింగ్, పరిశ్రమలు ఉన్న ప్రాంతంలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ గ్రామంలో అవసరమైన ఇతర మౌలిక (తరువాయి 4లో...)



# గంజాయి రవాణా ఘటనలో సంతమాగులూరు ఎస్ఐ




నిర్లక్ష్యంగా వాహనం నడిపి ప్రమాదానికి కారణం కావడం పై పోలీసు ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఘటన జరిగిన అద్దంకితో పాటు బల్లికురవ, సంతమాగులూరు ప్రాంతాల్లో విచారణ నిర్వహించారు. గంజాయిని సొంత వాహనంలో ఎందుకు తరలించాల్సి వచ్చిందన్న అంశం పై సంబంధిత పోలీసుల నుంచి వివరణ కోరారు. క్షేత్రస్థాయిలో విచారణ అనంతరం నిర్లక్ష్యానికి కారణమైన పోలీసు అధికారుల పై చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ హర్షవర్ధన్‌రాజు తెలిపారు.


# రీ సర్వే ప్రక్రియను గడువులోగా అధికారులు పూర్తి చేయాలి



పరిశీలించి, తక్షణమే పరిష్కార మార్గం చూపాలని కలెక్టర్ తెలిపారు. 13,267 అర్జీలు రీ సర్వే పై నమోదు కాగా అత్యధిక భాగం పరిష్కరించామన్నారు. క్షేత్రస్థాయిలో నమోదైన అర్జీల పరిష్కారంలో నాణ్యత లోపించడంతో 337 అర్జీలు పునరావృతం అయ్యాయన్నారు. ప్రజల నుంచి సంతృప్తి స్థాయి పెరగాలన్నారు. లబ్ధిదారులందరికీ పాస్ పుస్తకాలు అందజేయాలన్నారు. సాధారణ 'మీకోసం' లో నమోదవుతున్న అర్జీల పరిష్కారంపై సమగ్ర నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పునరావృతం అవుతున్న అర్జీలపై మండలాల వారీగా నివేదిక ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వెంకటరమణ, ఒంగోలు ఆర్‌డిఓ టి చంద్రశేఖర్ నాయుడు, సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వెలుగొండ నిరువస్తులకు మరో రూ.250 కోట్లు పరిహారం జమ



# ఓటర్ జాబితా ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

మండలంలోని సీతానాగులవరం గ్రామంలోని 124, 126 పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సందర్శించి, అక్కడ జరుగుతున్న క్లెయిమ్స్, ఆక్షేపణల హియరింగ్ (విచారణ) ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రెవెన్యూ సిబ్బందితో మాట్లాడుతూ, ఓటర్ల నమోదు, మార్పులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను (క్లెయిమ్స్) ఎప్పటికప్పుడు పరిశీలించి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం మార్కాపురం పట్టణంలోని ఆజాద్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, తప్పుల సవరణలు, అడ్రస్ మార్పులు, అలాగే ఒక నియోజకవర్గం నుండి మరొక నియోజకవర్గానికి ఓటు బదిలీ చేసుకోవడానికి ఈ ప్రత్యేక ప్రచార దినోత్సవాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈనెల 29, 30న స్పెషల్ కంపిండే జరుగనుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని, అలాగే రాబోయే రోజుల్లోనూ నిర్వహించే ప్రత్యేక క్యాంప్‌లలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, బిఎల్ఓ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# పొదిలిలో వైభవంగా శ్రీ సాయిరాం రెసిడెన్సి లాడ్జి ప్రారంభం



వివరించారు. ఈ కార్యక్రమంలో పొదిలి నగర పంచాయతీ కమిషనర్ రామ్మోహన్‌రావు, పొదిలి ఎస్ఐ సూరెడ్డి రాజేష్, పొదిలి నగర పంచాయతీ క్లస్టర్ ఇన్‌ఛార్జి వరికుంట్ల అనిల్ (పండు), పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, మాజీ జడ్పీటిసి సభ్యులు కాటూరి వెంకట నారాయణబాబు, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లికార్జున, మాజీ వైస్ సర్పంచ్ షేక్ జిలాని, పొదిలి పట్టణ తెలుగుయువత అధ్యక్షులు షేక్ కాలేషా, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

ఛార్జీషీటు దాఖలు మరియు పెండింగ్ కేసులు తదితర అంశాలపై పోలీస్ అధికారులను ఆరా తీశారు. నేర నియంత్రణ, నేరాల ఛేదించుట, అసాంఘిక కార్యకలాపాల కట్టడి, శాంతి భద్రతలకు పరిరక్షణకు అధికారులకు పలు కీలక సూచనలు మరియు మెళకువలను తెలియజేసారు. ఈ నేర సమీక్షా సమావేశంలో జిల్లాలో నేరాల నియంత్రణపై ప్రత్యేక కార్యచరణతో ప్రణాళికా బద్ధమైన చర్యలు తీసుకోవాలని, కేసులలో సమగ్ర దర్యాప్తు చేసి, మహిళా సంబంధిత నేరాల్లో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట సమయం లోపల బాధితులకు న్యాయం అందించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఫోక్సో, రేప్, క్రైమ్ అగినెస్ట్ ఉమెన్, ప్రాపర్టీ కేసుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, అలాగే ఆయా కోర్టు కేసులలో శిక్షల శాతం మరింత పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ల వారీగా యూఐ కేసులు తగ్గించుకోవాలని, వీలైనంత త్వరగా పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలని, అరెస్టులు, చార్జ్ షీట్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్ లో ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను శాంతియుతంగా జరిపించేలా ప్రణాళికా బద్ధంగా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామపంచాయతీ మున్సిపాలిటీ ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ స్టేషన్ లొకేషన్, పోలింగ్ బూత్లను విజిట్ చేయాలని, సమస్యాత్మక, అతి సమస్యాత్మక ప్రాంతాల సమాచారం, అక్కడ తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, క్షేత్రస్థాయిలో పరిశీలించి సమాచారం తీసుకోవాలన్నారు. అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించాలని గతంలో ఉన్నా పాత ముద్దాయిల పై బైండ్ ఓవర్ చేయాలని, ఎన్ఫోర్స్మెంట్ చేయాలని పలు అంశాలపై ప్రజలు అవగాహన కల్పించాలన్నారు. మహిళలు, చిన్నారులకు సంబంధించిన కేసుల పై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత గడువులో చార్జిషీట్‌ను దాఖలు చేయాలన్నారు. స్మార్ట్ పోలీసింగ్ సాంకేతికత అప్లికేషన్లో భాగంగా క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్, సీసీటీవీ నిఘా, డ్రోన్ సర్వైలెన్స్, ఇతర డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను సమర్థవంతంగా వినియోగించి నేరాలను ముందుగానే గుర్తించి, ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించవచ్చని తెలిపారు. సిబ్బంది సంక్షేమం పై ప్రత్యేక దృష్టి ఉంచాలన్నారు. అన్ని పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాలు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని, సీసీటీఎన్ఎస్‌లో ఎఫ్ఐఆర్ మొదలుకొని కేసు డిస్పోసల్ వరకు ప్రతి ఒక ఫైల్‌ను సిసిటిఎన్ఎస్‌లో అప్లోడ్ చేయాలన్నారు. పోలీసు స్టేషన్లకు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా, మర్యాదగా వ్యవహరించాలని, పోలీసు అధికారులు నిత్యం అప్రమత్తంగా ఉంటూ సమర్థవంతంగా పని చేయాలని, ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించి భాదితులకు న్యాయం చేకూరుస్తామనే భరోసా కల్పించాలన్నారు. ఈ నేర సమీక్ష సమావేశంలో మార్కాపురం ఓఎస్‌డి నవజ్యోతి మిశ్రా, అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు, అడిషనల్ ఎస్పీ (క్రైమ్) సిహెచ్ వెంకటేశ్వర్లు, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి శ్రీధర్ బాబు, దర్శి డిఎస్పీ బాలమురళీకృష్ణ, మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.





# ఆర్యవైశ్య మహాసభ సభ్యత్వం, భవన నిర్మాణానికి అందరు కృషి చేయాలి

మాజీ జిల్లా సంఘం అధ్యక్షులు బుధవారపు కృష్ణమూర్తిని కలిసిన జిల్లా కమిటీ సభ్యులు





(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఆగస్టు 22)

ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహా సభ సంఘ అభివృద్ధికి కృషి చేయాలని కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం కడప ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు, పొలతల శ్రీ వాసవి ఆర్యవైశ్య అన్నదాన సత్రం ప్రస్తుత అధ్యక్షులు బుధవారపు కృష్ణమూర్తిని శనివారం మర్యాదుపూర్వకంగా కలిశారు. ఆర్యవైశ్య మహాసభ సభ్యత్వం, విజయవాడలో నిర్మాణంలో ఆర్యవైశ్య మహాసభకు విరాళం అందించాలని ఆయన్ను కోరారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ, గౌరవాధ్యక్షులు కెవి సుబ్బారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ యలిశెట్టి ప్రసాద్, సెక్రటరీ సివి నాగేశ్వరరావు, ట్రెజరర్ పబ్బతి చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు కొలిశెట్టి నాగరాజా, ప్రెసిడెంట్ పబ్బతి సత్యనారాయణ, యువజన సంఘం ట్రెజరర్ మేధా హాల్ భార్గవ్, జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దొంతు సతీష్‌తో పాటు పలువురు కలిసి శాలువతో సత్కరించారు.

# గాంధీ రోడ్డులో విజిబుల్ పోలీసింగ్ డ్రగ్స్, గంజాయిపై అవగాహన





(షణ్ముఖ వెలుగు, ప్రొద్దుటూరు, ఆగస్టు 22)

జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ప్రొద్దుటూరు వన్ టౌన్ సిఐ వెంకట కొండారెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐలు, పోలీసు సిబ్బందితో కలిసి గాంధీ రోడ్డులో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ రోడ్డులోని ప్రధాన ప్రాంతాల్లో కాలినడకన పర్యటిస్తూ ప్రజలు, వ్యాపారులను కలిసి డ్రగ్స్, గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలు, యువతపై వాటి దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, డ్రగ్స్ లేదా గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. అలాగే ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించేందుకు, శాంతిభద్రతల పరిరక్షణకు విజిబుల్ పోలీసింగ్, ఫుట్ పెట్రోలింగ్‌ను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ మధుసూదన్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కాంప్లెక్స్ సమావేశాలతో బహుళ ప్రయోజనం



(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 22)
కాంప్లెక్స్ సమావేశాలతో ఉపాధ్యాయులు బహుళ నైపుణ్యాలను సొంతం చేసుకోవచ్చని ఎంఈవో అబ్దుల్ సత్తార్ చెప్పారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అర్ధవీడు, బేస్తవారిపేట, కంభం మండలాల నుండి ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్ ఉపాధ్యాయులు అందరూ హాజరయ్యారు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ ద్వారా విషయ నైపుణ్యాల పై అవగాహన పెంచుకున్నారు.

## మన బడి-మన భవిష్యత్తులో సివిల్ వర్క్స్ పనులు ప్రారంభం



(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 22)
స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'మన బడి-మన భవిష్యత్తు' కార్యక్రమంలో భాగంగా నిలిచిపోయిన సివిల్ వర్క్స్ పనులను శనివారం పునఃప్రారంభించారు. నిధుల కొరత కారణంగా గతంలో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు మధ్యలో నిలిచిపోయాయి. ప్రస్తుతం నిధులు అందుబాటులోకి రావడంతో పనులను తిరిగి ప్రారంభించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ సత్తార్ తెలిపారు. అదనపు తరగతి గదులకు సంబంధించిన గోడల ప్లాస్టింగ్, ఫ్లోరింగ్ తదితర పనులను చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయించి తరగతి గదుల కొరత తీర్చడంతో విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యాబోధన అందించేందుకు అవకాశం కలుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో పీఎంసీ చైర్మన్ కంచి రామారావు పాల్గొన్నారు.

## పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం అవసరం ఎమ్మెల్యే మాలకొండయ్య



(షణ్ముఖ వెలుగు, చీరాల, ఆగస్టు 22)
స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. ప్రతి నెలా మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా చీరాల చిన్నపిల్లల పార్కులో శనివారం నిర్వహించిన పారిశుధ్య కార్యక్రమంలో ఆయన పాల్గొని చీపురు పట్టి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత కేవలం అధికారుల బాధ్యత కాదని, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. పార్కులు, రహదారులు, కాలనీలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజలు సహకరించాలని కోరారు. పరిశుభ్రమైన చీరాల నిర్మాణానికి ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ డానియల్ జోసెఫ్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ రహదారి 40 పై మైదుకూరు అర్బన్ సీఐ

### ఆధ్వర్యంలో హెల్మెట్ అవగాహన డ్రైవ్
### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
### హెల్మెట్ ధరించకపోవడం ప్రాణాంతకం
### రోడ్డు ప్రమాదాల నివారణకే ప్రత్యేక తనిఖీలు
### సీఐ కె రమణారెడ్డి స్పష్టం



(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, ఆగస్టు 22)
కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, మైదుకూరు డీఎస్పీ జి రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణలో మైదుకూరు పట్టణంలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. మైదుకూరు అర్బన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె రమణా రెడ్డి స్వయంగా రంగంలోకి దిగి, జాతీయ రహదారి 40 పై ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధారణపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మైదుకూరు అర్బన్ సీఐ మాట్లాడుతూ వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం అత్యంత ప్రమాదకరమని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలు



సంభవించినప్పుడు అత్యధికంగా తలకు తీవ్ర గాయాలు కావడం వల్లే ప్రాణనష్టం జరుగుతోందని, ప్రతి ఒక్కరూ హెల్మెట్‌ను తమ ప్రాణ రక్షణ కవచంగా భావించాలని ఆయన పిలుపునిచ్చారు. సొంత భద్రతతో పాటు కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడపాలని సీఐ కె రమణారెడ్డి హితవు పలికారు. కేవలం పోలీసుల తనిఖీల నుంచి లేదా చలానాల నుంచి తప్పించుకోవడానికి మాత్రమే కాకుండా, స్వీయ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రయాణించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారి పై, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వారిపై రాబోయే రోజుల్లో చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ కె రమణారెడ్డి స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. పట్టణంలో రోడ్డు ప్రమాదాలను నివారించి, సురక్షిత ప్రయాణ వాతావరణాన్ని కల్పించడమే పోలీసు శాఖ యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి, ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని సీఐ కె రమణారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రత్యేక తనిఖీ కార్యక్రమంలో మైదుకూరు అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 22)
టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, (స్వయం ప్రతిపత్తి), కందుకూరు నందు ఈరోజు స్కందపురి సేవా సమితి, కళాశాల వృక్ష శాస్త్ర విభాగం, కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో మియావాకి వనంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఎస్‌బిఐ కందుకూరు రీజినల్ ఆఫీస్ వారు అందించిన 500 మొక్కలను ఈరోజు మియావాకి వనంలో రెండవ దశగా నాటడం జరిగింది. కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కే శ్రీనివాసులు



మాట్లాడుతూ మొక్కలు అందించిన ఎస్‌బిఐ వారికి, స్కందపురి సేవా సమితి చైర్మన్ శ్రీమతి పువ్వాడి మౌనికాకు ధన్యవాదాలు తెలియజేశారు. పర్యావరణాన్ని కాపాడటం అందరూ బాధ్యత అని, విద్యార్థినీ విద్యార్థులు మరింత చొరవతో మన పరిసరాలను కాపాడుకోవడానికి, కాలుష్యాన్ని తగ్గించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ కె అనూష మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, స్కందపురి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మియావాకి వనం కాలుష్యాన్ని తగ్గించడానికి, పర్యావరణ సమతుల్యతను కాపాడడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. స్కందపురి సేవా సమితి చైర్మన్ పువ్వాడి మౌనిక మాట్లాడుతూ మియావాకి వనం ఏర్పాటు చేయడానికి సహకరించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు, మున్సిపల్ కమిషనర్ కె అనూష, ఇతర పుర ప్రముఖులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఎల్‌నినో ప్రమాదాన్ని ఎదుర్కొంటున్న ఈ తరుణంలో మొక్కలు నాటడం, వాటిని పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వృక్ష శాస్త్ర అధ్యాపకులు రాజశేఖర్, డాక్టర్ ఎన్ తిరుపతిస్వామి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు, కే నరేష్ రాజా, డాక్టర్ కె వి పద్మావతి, అధ్యాపకులు డాక్టర్ ఎన్వి శ్రీహరి, డాక్టర్ పి రాజగోపాల్‌తో పాటు అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్య ఏదైనా... పరిష్కరించేది "సాంబన్నే"

## ఫిర్యాదు వాట్సాప్‌లో.. పరిష్కారం క్షణాల్లో..
## వాట్సాప్ వేదికగా ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ఏలూరి వినూత్న కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఆగస్టు 22)
ప్రజల గోడు నేరుగా వినడం, వేగంగా పరిష్కారం చూపడం లక్ష్యంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కొత్త తరహా కార్యక్రమాన్ని అమల్లోకి తెచ్చారు. గ్రామాల్లో తలెత్తే స్థానిక సమస్యలను ప్రజలు నేరుగా వాట్సాప్ ద్వారా తన క్యాంపు కార్యాలయానికి తెలియజేసేలా ఏర్పాటు చేశారు. సమస్య అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను అప్రమత్తం చేసి, పరిష్కారమయ్యే వరకూ ప్రత్యేక దృష్టి సారించడం ఈ కార్యక్రమ ప్రత్యేకత.

**మార్టూరులో మంచినీటి ఘోష తీరేలా...**

మార్టూరు గ్రామంలోని పీర్ల చావిడి ప్రాంత వాసులు మంచినీటి కటకటతో ఇబ్బందిపడుతున్నామని, కొత్త బోరు వేయించాలని వాట్సాప్ ద్వారా విన్నవించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి, మార్టూరు ప్రత్యేక అధికారి శ్రీనివాసరావును వెంటనే బోరు నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. అదే గ్రామంలోని గొట్టిపాటి నగర్‌లో బోరు పంపు అవసరమని మరో ఫిర్యాదు అందడంతో, మంచినీటి సమస్య తీర్చేందుకు బోరు ఏర్పాటు



చేయాలని గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి శ్రీనివాసరావును ఆయన ఆదేశించారు.

**నాగండ్లలో ప్రమాదకర విద్యుత్ తీగలపై తక్షణ చర్యలు**

ఇంకొల్లు మండలం నాగండ్ల గ్రామంలో బ్రహ్మంగారి గుడి బజారు, రాముల వారి దేవాలయం సమీపంలో విద్యుత్ తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా మారాయని స్థానికులు వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి, విద్యుత్ శాఖ అధికారులను తక్షణమే రంగంలోకి దింపారు. విద్యుత్ శాఖ అధికారులు గ్రామానికి వెళ్లి తీగలను పరిశీలించి, రెండు మూడు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**ప్రజల నుంచి భారీ స్పందన**

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. సమస్యలపై ఆయన చూపుతున్న తక్షణ చొరవకు, అధికారులను అప్రమత్తం చేస్తున్న తీరుకు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# ఆపన్నులకు అండగా ఎమ్మెల్యే సాంబన్న

## ముగ్గురు నిరుపేద రోగులకు రూ.3.59 లక్షల ఎల్ఓసిలు

(షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఆగస్టు 22)

అనారోగ్యంతో ఆసుపత్రి పాలై.. వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అండగా నిలిచారు. ఆపదలో ఉన్న వారి పరిస్థితిని తెలుసుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్‌వోసిల నుంచి ఆర్థిక సాయం అందేలా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఎమ్మెల్యే కృషితో నియోజకవర్గానికి చెందిన ముగ్గురు నిరుపేద రోగులకు మొత్తం రూ.3,59,590 విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్‌లు మంజూరయ్యాయి.

**రెండేళ్లుగా సమస్యలతో సతమతం..**

మార్టూరు మండలం దేగరముడికి చెందిన జాంపని నాగలక్ష్మి గత రెండేళ్లుగా గర్భ సంబంధిత ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. దీనికితోడు గాల్‌బ్లాడర్‌లో రాళ్ల సమస్య తలెత్తడంతో చికిత్స కోసం నరసరావుపేటలోని ఆసియన్ హాస్పిటల్స్‌లో చేరారు. వైద్య ఖర్చులు భారంగా మారిన పరిస్థితుల్లో కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ఏలూరి సహాయాన్ని కోరారు. స్పందించిన ఆయన జవీ=ఖీ ద్వారా రూ.1,03,317 సాయం అందేలా చర్యలు చేపట్టారు.

**రోడ్డు ప్రమాదంలో గాయాలు.. ఆపరేషన్‌కు ఆర్థిక సాయం**

మార్టూరు మండలం కొనంకి చెందిన బండారు యేసు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో పక్కటెముకలు విరగడంతో గుంటూరులోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్యులు శస్త్రచికిత్స చేయాలని సూచించడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఒకవైపు ప్రాణాపాయం నుంచి బయటపడేందుకు వైద్యం.. మరోవైపు ఖర్చులు భరించే పరిస్థితి లేకపోవడంతో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో పడింది. ఈ విషయం ఎమ్మెల్యే ఏలూరి దృష్టికి వెళ్లడంతో వెంటనే స్పందించి సిఎంఆర్ఎఫ్ ద్వారా రూ.2,06,954 విలువైన ఎల్‌వోసీ మంజూరయ్యేలా కృషి చేశారు.

### ఆపదలో ఉన్న కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గేలా ఎమ్మెల్యే ప్రత్యేక కృషి




**అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు ఊరట**

యద్దనపూడి మండలం గన్నవరం గ్రామానికి చెందిన అల్లాడి హేమ కొంతకాలంగా గర్భసంచిలో గడ్డల సమస్యతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. వైద్య చికిత్స కోసం చిలకలూరిపేటలోని వరలక్ష్మి ఫెర్టిలిటీ అండ్ మెటర్నిటీ ఆసుపత్రిని ఆశ్రయించారు. వైద్య ఖర్చులు భరించే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే ఏలూరి దృష్టికి తీసుకెళ్లగా.. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.49,319 విలువైన ఎల్‌వోసీ మంజూరైంది. దీంతో హేమ కుటుంబానికి కొంత ఆర్థిక భరోసా లభించింది.

**ఆపదలో ఉన్నవారికి 'సాంబన్న' అండ**

అనారోగ్యంతో ఆసుపత్రి పాలైన పేద కుటుంబాలకు వైద్య ఖర్చులు పెద్ద భారంగా మారుతున్న నేపథ్యంలో ప్రభుత్వ సహాయ నిధి ద్వారా వారికి అండగా నిలవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పేదల కష్టాన్ని తన కష్టంగా భావించి ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడమే లక్ష్యంగా ఎమ్మెల్యే ఏలూరి పనిచేస్తున్నారని పలువురు పేర్కొన్నారు. అధికారిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా.. నియోజకవర్గంలో ప్రజల ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులను తెలుసుకుని, అవసరమైన సందర్భాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం అందేలా ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. ఆపదలో ఉన్న మూడు కుటుంబాలకు ఒకేసారి రూ.3.59 లక్షలకుపైగా జవీ=ఖీ సాయం అందడం.. వైద్య ఖర్చుల భారంతో కుంగిపోతున్న కుటుంబాలకు కొంత ఊరటనిచ్చింది. ప్రజా సమస్యల పరిష్కారంలో అభివృద్ధితో పాటు మానవీయతకు ప్రాధాన్యం ఇస్తున్న ఏలూరి చొరవకు ఇది మరో నిదర్శనంగా నిలిచింది.

## బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించడం పై హర్షం




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 22)

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34% రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై ఒక బీసీ నాయకుడిగా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బిసి నాయకుడు మర్రిబోయిన వెంకయ్య యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి బీసీల తరపున కృతజ్ఞతలు తెలియపరుస్తున్నట్లు పేర్కొన్నాడు. మన కందుకూరు నియోజకవర్గ బీసీ లందరూ ఇప్పటివరకు ఏ ప్రభుత్వమైనా, ఏ నాయకుడైనా ఎన్నికలప్పుడు వచ్చి బీసీలకు అది చేస్తాం, ఇది చేస్తామని మాయమాటలు చెప్పి పబ్బం గడుపుకునే వారే. కానీ ఆనాడు ఎన్నికలవేళ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట నిలబెట్టుకున్నారన్నారు. బీసీలకు 34% రిజర్వేషన్ నిర్ణయం కూడా ఒక విప్లవాత్మక నిర్ణయం. శాసనసభలో ఈ రిజర్వేషన్ కి మద్దతు తెలిపి ఆమోదించిన ప్రతి సభ్యునికి, ప్రత్యేకంగా బీసీల అభివృద్ధిని, మంచితనాన్ని కోరుకునే మన కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావుకి ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే స్థానిక ఎన్నికలలో అత్యధిక బీసీలను గెలిపించుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## పొదిలి నగర పంచాయతీలో ముమ్మరంగా ఓటర్ల విచారణ

### బూత్ నెంబర్ 219 వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కమిషనర్

### ప్రక్రియలో పాల్గొన్న మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 22)

పొదిలి మున్సిపాలిటీ పరిధిలోని పడమటిపాలెం ప్రాంతానికి చెందిన 219వ నెంబర్ పోలింగ్ బూత్ ఓటర్ల వివరాల సవరణ,



పరిశీలన ప్రక్రియ శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వేగవంతంగా పూర్తయింది. ఈ ప్రత్యేక విచారణ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పాల్గొని దరఖాస్తులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్‌రావు హాజరై నమోదు కాబడిన వివరాలను మరియు దరఖాస్తుల స్థితిని స్వయంగా పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా పరిశీలన సాగిందని ఆయన తెలిపారు. ఈ విచారణలో ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, టీడీపీ బూత్ కమిటీ కన్వీనర్ షేక్ ఖాదర్ బాషా (బుజ్జి), కమిటీ సభ్యులు ముల్లా మదర్‌వలి పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేశారు. విచారణ ప్రక్రియ వేగవంతంగా ముగిసేందుకు సహకరించిన బిఎల్‌ఓలు తులసి, యోహాన్, తదితర సిబ్బందిని, స్థానిక నాయకులను అధికారులు అభినందించారు.

## స్వచ్ఛ ఒంగోలుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

### ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 22)

స్వచ్ఛ ఒంగోలు సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు పిలుపునిచ్చారు. ప్రగతి కాలనీలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా సమీపంలోని కుంటలో ఆయిల్ బాల్స్ వదిలారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఒంగోలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో పరిశుభ్రతపై మరింత అవగాహన పెంపొందించాలని, స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రజలు యంత్రాంగానికి సహకరించాలని కోరారు. 2014-2019 మధ్య ప్రగతి కాలనీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే వివరించారు. సుమారు రూ.5 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఒంగోలు నగర అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని పేర్కొన్నారు. ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు మాట్లాడుతూ ఒంగోలు నగర అభివృద్ధి, సుందరీకరణకు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. నగరాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలని కోరారు. మాజీ మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ గత 11 ఏళ్లుగా స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజల్లో పరిశుభ్రతపై మరింత మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ బజార్ చైర్మన్ పల్లపోతు వెంకటేశ్వర్లు, నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ నగేష్, మాజీ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, టీడీపీ నగర అధ్యక్షుడు బండారు మదన్, తదితరులు పాల్గొన్నారు.











## అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతమే లక్ష్యంగా ద్వితీయ విడత శిక్షణ

### మైదుకూరు, ఖాజీపేట కేంద్రాల్లో ప్రారంభమైన కార్యక్రమం

### హాజరైన ఐసిడిఎస్ అధికారులు, డిఆర్పీలు

(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, ఆగస్టు 22)



ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మైదుకూరు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు ద్వితీయ విడత శిక్షణా కార్యక్రమం శనివారం ఘనంగా ప్రారంభమైంది. మైదుకూరు మండలంలోని వైఎస్ఆర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ఖాజీపేట మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ నందు ఈ శిక్షణా తరగతులను ఏర్పాటు చేశారు. ఆగస్టు 22, 24, 25వ తేదీల్లో మూడు రోజుల పాటు జరగనున్న ఈ శిక్షణలో భాగంగా మొదటి రోజు శిక్షణా తరగతులను విజయవంతంగా నిర్వహించారు. ప్రాథమిక బాల్య సంరక్షణ, పూర్వ ప్రాథమిక విద్య అందించడంలో అంగన్‌వాడీ కేంద్రాల పాత్రను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడం, కార్యకర్తల నైపుణ్యాలను పెంపొందించడమే ధ్యేయంగా ఈ శిక్షణ ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మైదుకూరు ఐసిడిఎస్ సీడీపీఓ, మైదుకూరు ఎంఈఓ, సంబంధిత పాఠశాలల ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎంలు, డీఆర్‌పీలు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## మైదుకూరు నూతన ఏజీపీ బికె శ్రీనివాసులుకు తహసీల్దార్ సన్మానం

(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, ఆగస్టు 22)




వైఎస్ఆర్ జిల్లా మైదుకూరు సివిల్ కోర్టు నూతన అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా బాధ్యతలు స్వీకరించిన బి కె శ్రీనివాసులును మైదుకూరు తహసీల్దార్ నరేంద్ర రాజసింహ కలిశారు. మైదుకూరు కోర్టు ప్రాంగణంలోని ఏజీపీ కార్యాలయంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేంద్ర రాజసింహ నూతన ఏజీపీ బికె శ్రీనివాసులును శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రభుత్వానికి సంబంధించిన న్యాయపరమైన అంశాలు, కేసుల విచారణల సమర్థవంతమైన నిర్వహణపై పలు విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సినిమా థియేటర్లలో ఎస్ఐఆర్ 2026 పై అవగాహన కల్పించాలి



### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, ఆగస్టు 22)

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ 2026లో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాపై అర్హులైన పౌరులు తమ అభ్యంతరాలు, క్లెయిమ్‌లను నిర్ణీత గడువులోగా దాఖలు చేసేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. ఈ మేరకు సినిమా థియేటర్లలో ప్రతి సినిమా ప్రారంభానికి ముందు, అలాగే విరామ సమయంలో ఓటరు అవగాహనకు సంబంధించిన వీడియోలు, ప్రచార చిత్రాలను ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టెలివిజన్, నాటకరంగ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ఇప్పటికే సమాచార, రెవెన్యూ అధికారుల ద్వారా సంబంధిత సినిమా థియేటర్ యాజమాన్యాలకు సూచనలు అందించామన్నారు. ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు, వివరాలను పరిశీలించుకోవడంతో పాటు అర్హులైన వారు తమ క్లెయిమ్‌లు, అభ్యంతరాలను నిర్ణీత విధానంలో దాఖలు చేసేలా ప్రజలకు అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ అవగాహన ప్రచార వీడియోలను ఆగస్టు 30, 2026 వరకు సినిమా థియేటర్లలో ప్రదర్శించాలని కోరినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.


## చిన్నారుల సమగ్ర అభివృద్ధి కోసమే జ్ఞాన జ్యోతి శిక్షణ



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఆగస్టు 22)
ఐదేళ్లలోపు చిన్నారుల సమగ్ర అభి వృద్ధి కోసమే జ్ఞాన జ్యోతి శిక్షణ ఇస్తున్నట్టు డిఅర్పిలు ఎన్ శ్రీనివాసరెడ్డి, యి వెంకటరావు, వి సాంబశివరావు, కే వాణిశ్రీ, ఎన్ సుమలత తెలిపారు. శనివారం 120 రోజుల జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం రొండో సెక్షన్ లో బాగంగా చిన్నగంజాం మండలం కడవకుదురు హైస్కూల్ నందు డిఅర్పిల అధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు, అయాలకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు ఆటపాటలతో విద్యను నేర్పే విధానంలో మెళకువలు, అభ్యాసనా నైపుణ్యాలు, సమ్మిళిత విద్య పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ పోలేరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఆగస్టు 22)



మండలంలోని కోత్తపాలెం నందు వెలసియున్న శ్రీ పోలేరమ్మ అమ్మవారికి శ్రవణ మాసం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా శుక్రవారం రాత్రి బోడ్డు, గాలి వారి ముఠా అధ్వర్యంలో ప్రత్యేక పూజలు, భజనలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వరలక్ష్మి పూజ సందర్భంగా అమ్మవారికి పసుపు, కుంకుమ, చీరలు, జాకెట్లు సమర్పించి



కుంకుమ భరణులు కట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన భజనలు అందరిని అలంరించాయి. ఈ కార్యక్రమంలో బొడ్డు కృష్ణారెడ్డి,బొడ్డు శ్రీనివాస రెడ్డి, గాలి జాలిరెడ్డి, ముప్పాల వెంకటేశ్వర్లరెడ్డి, బోడ్డూ రమణరెడ్డి, పాకనాటి కృష్ణారెడ్డి, రాజు శ్రీనివాసరెడ్డి, రాజు రామచంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చదువుకు పేదరికం అడ్డుకారాదు జాంఢ్రపేట విద్యార్థినికి పట్టభద్రుల సంఘం ఆర్థికసాయం

(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, ఆగస్టు 22)




జాంఢ్రపేటకు చెందిన విద్యార్థిని బండ్ల ఉమాసాయి మహేశ్వరి బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఉన్నత విద్యకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో ఆమె తండ్రి బండ్ల బాలసుబ్రహ్మణ్యం పట్టభద్రుల సంఘాన్ని సంప్రదించి ఆర్థికసాయం కోరారు. స్పందించిన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థినికి రూ.7 వేల ఆర్థికసాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ పేదరికం కారణంగా ఏ విద్యార్థి ఉన్నత చదువులకు దూరం కాకూడదనే ఉద్దేశంతో సంఘం తరఫున ఆర్థికసాయం అందించినట్లు తెలిపారు. విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించేందుకు తమ వంతు ప్రోత్సాహం అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు నున్నా శివప్రసాదరావు, డీవీఆర్ నాగరాజు, కిరణ్‌కుమార్, శ్రీమన్నారాయణ, రంగనాథ్ గుప్తా, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కొరత సృష్టిస్తే సహించేది లేదు అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్ రద్దు



### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
### వంద శాతం పంటల బీమా చెల్లింపులు జరగాలి
### గ్రామ, గ్రామాన అవగాహన కల్పించాలి

(షణ్ముఖ వెలుగు, శ్రీకాకుళం, ఆగస్టు 22)
జిల్లాలో ఏ ఒక్క రైతు ఇబ్బందులు పడకుండా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో 4,08,995 ఎకరాల సాధారణ సాగు విస్తీర్ణానికి గాను ఇప్పటివరకు 3,65,604 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. ఈ సాగు విస్తీర్ణానికి రెండో దశ వరకు 26,440 టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటివరకు 25,860 టన్నుల యూరియాను సరఫరా చేసినట్లు తెలిపారు. ఇందులో సుమారు 12,000 టన్నుల యూరియాను రైతు సేవా కేంద్రాలు, సహకార సొసైటీల ద్వారా రైతులకు అందించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలో మరో 11,659 టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులకు ఎలాంటి కొరత లేదని అధికారులు వెల్లడించారు. అదేవిధంగా 3,707 టన్నుల డీఏపీ నిల్వలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరానికి అనుగుణంగా ఎరువుల సరఫరాను



కొనసాగించాలని అధికారులకు మంత్రి సూచించారు.

**అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు**

ప్రైవేటు ఎరువుల డీలర్లు యూరియా, డీఏపీని ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠినంగా వ్యవహరించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. రైతులకు అవసరం లేని ఇతర ఎరువులను బలవంతంగా అంటగట్టే ప్రయత్నం చేసినా ఉపేక్షించరాదన్నారు. నిబంధనలు ఉల్లంఘించే డీలర్లపై తక్షణమే చర్యలు తీసుకుని, అవసరమైతే వారి లైసెన్సులు రద్దు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతుల ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ఎరువుల విషయంలో రైతులు ఒక్క రూపాయి కూడా అదనంగా చెల్లించాల్సిన పరిస్థితి రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తే వెంటనే తనిఖీలు నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేట్ డీలర్ల వద్ద అందుబాటులో ఉన్న ఎరువుల నిల్వలను కూడా గుర్తించి, ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. డీలర్ల వద్ద ఉన్న స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఎరువులను సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**వంద శాతం పంటల బీమా చెల్లింపులు జరగాలి**

జిల్లాలో అర్హులైన రైతులందరికీ నూటికి నూరు శాతం పంటల బీమా అందేలా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని మంత్రి ఆదేశించారు. ఒక్క అర్హత కలిగిన రైతు కూడా బీమా ప్రయోజనం కోల్పోకుండా గ్రామస్థాయిలో వివరాలను పరిశీలించి, అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. పంటల బీమా, ఎరువుల సరఫరా, సాగు విధానాలు, రైతులకు అందుతున్న ప్రభుత్వ పథకాలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖ అధికారులపై ఉందన్నారు. అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రతి గ్రామానికి వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడాలని, వారి సమస్యలను తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

**కాలువ చివరి భూముల్లో ఆరుతడి పంటలను ప్రోత్సహించాలి**

కాలువల చివరి ప్రాంతాల్లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలను ప్రోత్సహించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ రైతులకు అధిక ప్రయోజనం కలిగే పంటల సాగుపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామస్థాయిలో రైతులకు పంటల ఎంపిక, సాగు పద్ధతులు, ఎరువుల వినియోగంపై వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు ఇవ్వాలని తెలిపారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచడంతో పాటు, నకిలీ విత్తనాలు, అధిక ధరలకు ఎరువుల విక్రయాలు, అక్రమ నిల్వలు వంటి వాటిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.

## కాకుటూరి వారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బుర్రా

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 22)
లింగసముద్రం మండలం గంగపాలెం గ్రామం కాకుటూరి శ్రీనివాస్ ఆహ్వానం మేరకు గృహప్రవేశ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే, కందుకూరు నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అపరభగీరధుడు సిబిఎన్ కార్యసాధకుడు కందులకు ఘనంగా ప్రత్యేక పూజలు, పాలాభిషేకాలు



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 22)
పశ్చిమ ప్రాంత ప్రజలకు వెలిగొండ ప్రాజెక్టు ఒక వరం. ఈ ప్రాంత వాసుల కల. ఈ కలను సాహకారం చేసిన అపర భగీరధుడు, అపర మేధావి అయిన కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెలాఖరుకు కృష్ణా జలాలను పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు తరలించేందుకు ఎక్కడ ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా ఉండేందుకు ప్రతి గ్రామంలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించాలని మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశించడం జరిగింది. దీంతో ఆయన ఆదేశాల మేరకు మండల కేంద్రమైన తర్లుపాడులోని మెయిన్ బజార్ లో గల స్థానిక పట్టాభిరామ స్వామి దేవాలయంలో టిడిపి నాయకులు భారీ స్థాయిలో వేదపండితుడైన ఓరుగంటి ప్రసాద్‌తో శాస్త్రయుక్తంగా మంత్రోచ్ఛారణలతో ప్రత్యేక పూజలు, పాలాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కోలగట్ల కాశీశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 1996లో వెలుగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారన్నారు. ఈ మధ్యకాలంలో ఈ ప్రాజెక్టు పనులు ఎన్నో ఒడిదుడుకులకు లోనై నత్తనడకన సాగుతున్న క్రమంలో చివరికి అపరభగీరధుడు, అపరమేధావి, అపరచానిక్యుడు రాజనీతి కోవిదుడైన నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోనే పూర్తి చేసి ఈ నెలాఖరుకు



కృష్ణా జలాలను పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు విడుదల చేయడం జరుగుతుందన్నారు. అలాగే మార్కాపురం నియోజకవర్గంలో 6 మంది శాసనసభ్యులు స్థానికంగా ఉన్నప్పటికీ ఏ ఒక్కరూ మార్కాపురం అభివృద్ధిని కాంక్షించిన వారు లేరన్నారు. ఈక్రమంలో టిడిపి ఎమ్మెల్యే కందుల నారయణరెడ్డి టిడిపిలోకి రాజకీయ ఆరంగేట్రం చేసిన నాటి నుండి నేటి వరకు అలుపెరుగని పోరాటాలు చేసి నియోజకవర్గ అభివృద్ధి గురించి ఆలోచించిన వ్యక్తి ఒకే ఒక్కడు ఎమ్మెల్యే కందుల అన్నారు. రెండవ టన్నేల్, సాధన కోసం పాదయాత్రతో సాధించిన ఘనత కందులకే దక్కిందన్నారు. మార్కాపురాన్ని జిల్లా చేసేందుకు, వెలుగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేసేందుకు అలుపెరగని పోరాటం చేసి, పశ్చిమ ప్రాంత ప్రజల ఆశాజ్యోతిగా రాజకీయ ప్రస్థానంలో పట్టువదలని విక్రమాదిత్యుడు, రాజకీయ మొండోడుగా, కార్యసాధకుడిగా ప్రజల అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస జిల్లాలో ఘనంగా చెప్పుకునే స్థాయికి ఎదిగిన ఏకైక వ్యక్తి కందుల అన్నారు. ఇలాగే రాష్ట్ర అభివృద్ధి కోసం మరల టిడిపి ప్రభుత్వమే రావాలని దేవునిదయ, ప్రజల ఆశీర్వాదాలు ఎల్ల వేళలా ఉండాలని కోరారు. కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జి సుబ్బయ్య, ఈర్లపెద్ద కాశయ్య, అంగిరేకుల బాలకోటయ్య, ఈర్ల వెంకటయ్య, తిప్పిరెడ్డి వెలుగొండారెడ్డి, దోగిపర్తి మల్లికార్జునరావు, జి వెంకటేశ్వర్లు, ఎస్‌కె భాష, రిటైర్డ్ఆర్మీ, మేకల వెంకట్, కుందురు చిన్న కాశిరెడ్డి, వి వెంకటరెడ్డి, ఏరుల వెంకటరెడ్డి పిన్నిక ఆవురాజు, దొడ్డా వెంకటేశ్వర్లు, దొడ్డా సుబ్బారెడ్డి, ఎస్‌కె జమాల్వలి, కోలగట్ల నారాయణరెడ్డి, బుర్రి వెంకటేశ్వర్లు, శ్రీను, మహిళలు పాల్గొన్నారు.








షణ్ముఖ
# వెలుగు
ePaper
www.shanmukhavelugu.com


# బుచ్చయ్య చౌదరి సేవలు చిరస్మరణీయం
## ఎమ్మెల్యే విజయ్ కుమార్
## పిఎస్ఆర్ ఆధ్వర్యంలో సైకిల్ పంపిణీ

**(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, ఆగస్టు 22)**

పెదకొత్తపల్లి గ్రామ అభివృద్ధి కోసం మాజీ సర్పంచ్ పోతినేని బుచ్చయ్య చౌదరి చేసిన సేవలు చిరస్మరణీయమని సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ కొనియాడారు. మద్దిపాడు మండలం పెదకొత్తపల్లి జడ్పీ హైస్కూల్‌లో శనివారం మాజీ సర్పంచ్ పోతినేని బుచ్చయ్య చౌదరి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బుచ్చయ్య చౌదరితో తనకు మంచి అనుబంధం ఉండేదని, ఎవరు ఏమనుకున్నా తనకు నచ్చిన విధంగా గ్రామాభివృద్ధి కోసం పనిచేసే వ్యక్తి బుచ్చయ్య చౌదరి అని కొనియాడారు. 2004లో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో బుచ్చయ్య చౌదరి సర్పంచిగా ఉండగా పెదకొత్తపల్లి అభివృద్ధికి కలిసి పనిచేశామని గుర్తుచేశారు. అంజయ్యనగర్‌లో గ్రావెల్ పనులు, పాఠశాలకు అదనపు గదుల నిర్మాణం, రోడ్లు, చెరువు అభివృద్ధి వంటి పలు పనులను చేపట్టామని తెలిపారు. గ్రామం, ప్రజల అభివృద్ధి కోసం ఆయన జీవితాంతం పోరాడారని అన్నారు. పోతినేని శ్రీనివాసరావు (పీఎస్ఆర్) మాట్లాడుతూ తన తాత బుచ్చయ్య చౌదరి మృతి తనకు ఎంతో బాధ కలిగించిందన్నారు. గత ఏడాది తన పుట్టినరోజును తాతతో కలిసి జరుపుకున్నానని, ఈ ఏడాది ఆయన వర్ధంతి నిర్వహించడం బాధాకరంగా ఉందన్నారు. తనకు రాజకీయంగా మార్గదర్శకత్వం అందించి, రాజకీయ భవిష్యత్తుకు బాటలు వేసిన వ్యక్తి బుచ్చయ్య చౌదరి అని తెలిపారు. ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్‌కు తనను పరిచయం చేయడంతో పాటు రాజకీయంగా ఎదగడానికి ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. పెదకొత్తపల్లి జడ్పీ హైస్కూల్‌కు అవసరమైన వసతులపై ప్రధానోపాధ్యాయులు తమ దృష్టికి తీసుకురాగా, ఇద్దరం కలిసి వాటిని ఏర్పాటు చేశామని పీఎస్ఆర్ తెలిపారు. పదో తరగతి విద్యార్థులు ఇతర గ్రామాల నుంచి పాఠశాలకు రావడానికి ఇబ్బందులు పడుతున్నారని తెలియడంతో సుమారు 33 మంది విద్యార్థులకు పీఎస్ఆర్ ఆధ్వర్యంలో సైకిళ్లను ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, మండపల్లి శ్రీనివాసరావు, గట్టినేని అయ్యన్న, చిరంజీవి, మాజీ సర్పంచ్ కాకి శైలజ, పోతినేని శిరీష, స్కూల్ హెచ్‌ఎం, బుచ్చయ్య చౌదరి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.












# కనిగిరి ఆర్టీసీ డిపోలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం మొక్కలు నాటిన సిబ్బంది



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 22)**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కనిగిరి ఆర్టీసీ డిపో, బస్ స్టేషన్లలో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం ఆధ్వర్యంలో డిపో సిబ్బంది, అధికారులు శ్రమదానం చేసి డిపో పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ, డిపోలు, బస్సులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి ప్రయాణికులకు ఆరోగ్యకరమైన, కాలుష్య రహిత వాతావరణాన్ని అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. చెత్తను తొలగించడంతో పాటు ప్లాస్టిక్ నివారణ పై ప్రయాణికులకు అవగాహన కల్పించామని అన్నారు. అనంతరం ఆమె సిబ్బందితో కలిసి స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి, డిపో పరిసరాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్లు, ట్రాఫిక్ సూపర్వైజర్లు, డిపో సిబ్బంది, గ్యారేజ్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జ్ఞాన జ్యోతి పై శిక్షణా కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఆగస్టు 22)**

స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం ఐసిడిఎస్ సూపర్వైజర్ రిజ్వానా ఆధ్వర్యంలో జ్ఞాన జ్యోతి పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా కెఆర్‌పిఎస్ ఎస్‌కె ఖాదర్ బాషా మాట్లాడుతూ చిన్నారుల్లో వైకల్యాలను ప్రాథమిక దశలను గుర్తించి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో అంగన్వాడి కార్యకర్తలు కీలకపాత్ర పోషించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు ఆటపాటలతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన అందించాలని తెలిపారు. సమ్మెళత విద్య ప్రాధాన్యత ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు 21 రకాల వైకల్యాలపై అంగన్వాడి కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పి శ్రీనివాసులు, జి చంద్రశేఖర్, ఎంఈఓ రవిచంద్ర, అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ విద్యలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం




**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఆగస్టు 22)**

విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం, జిజ్ఞాస, పరిశీలనా శక్తిని పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం అని కేవలం పాఠ్యపుస్తక జ్ఞానమే కాకుండా, ప్రయోగాల ద్వారా ప్రత్యక్ష అనుభవాలను అందిస్తూ విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని చీరాల డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి గంగాధర్ అన్నారు. శనివారం మండలంలోని చిన్నగంజాం జెడ్పీ హైస్కూలు నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన చిన్నగంజాం, ఇంకోల్లు మండలల ప్రభుత్వ హైస్కూల్స్ నందు సేవలు అందిస్తున్న సైన్స్ ఉపాద్యాయులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి చీరాల డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి గంగాధర్ పాల్గొని పలు సూచనలు చేసి స్కూల్ అబ్యసన కార్యక్రమలపై సమీక్ష నిర్వహించారు. ఇ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ ఉపాద్యాయులు విద్యార్థులతో ప్రయోగశాలలో స్వయంగా ప్రయోగాలు చేయించి సులభంగా అర్థమయ్యేలా చేప్పాలనీ, విద్యార్థులకు భయాలను తొలగింసూ మూఢనమ్మకాలను పారద్రోలి, సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని, సృజనాత్మకతకు పదును పెట్టి సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలను సైన్స్ ఉపాద్యాయులు అలవాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కే శ్రీనివాసరెడ్డి, చిన్నగంజాం, ఇంకొల్లు మండలాల సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడవ జాతీయ అంతరిక్ష దినోత్సవ కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 22)**

మండల కేంద్రమైన ఉలవపాడు జివిఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం మూడవ జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వై సుధాకర్ బాబు మాట్లాడుతూ భారత ప్రభుత్వం శాస్త్ర, సాంకేతిక రంగాలలో స్వావలంబన సాధించాలని తద్వారా దేశ పురోగతికి పాటుపడాలని, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు, నూతన ఆలోచనలు గల యువతరానికి అనేక రాయితీలు, ఆర్థిక చేయూతనిస్తూ ప్రోత్సహిస్తుంది. వాటిని అందిపుచ్చుకునే స్థాయికి విద్యార్థులు ఎదగాలని ఆకాంక్షించారు. కళాశాల భౌతిక శాస్త్ర అధ్యాపకురాలు తేజస్వి మాట్లాడుతూ భారతదేశం అంతరిక్ష ప్రయాణాన్ని మరియు సాధించినటువంటి విజయాలను విద్యార్థులకు తెలియజేశారు. ముఖ్యంగా చంద్రయాన్ 3 ప్రయోగాన్ని గుర్తు చేస్తూ చంద్రుడు యొక్క దక్షిణ ధ్రువం మీద ప్రగ్యాన్ రోవర్ ను సేఫ్ గా ల్యాండ్ చేసినటువంటి మొట్టమొదటి దేశంగా మన భారతదేశం నిలిచిందని అందుకు ప్రతీకగా ప్రతి సంవత్సరం ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలియజేశారు. ఇందులో భాగంగా కళాశాల విద్యార్థినీ విద్యార్థులు అంతరిక్షానికి సంబంధించినటువంటి చార్టను మరియు మోడల్స్ను తయారుచేసి ప్రదర్శించడమైనది. విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడమైనది. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# అరుదైన వ్యాధితో బాధపడుతున్న విద్యార్థినికి సూర్య శ్రీ ట్రస్టు ఆర్థిక సహాయం

**(షణ్ముఖ వెలుగు, కొత్తగూడెం, ఆగస్టు 22)**

ఖమ్మం జిల్లా కొత్తగూడెంకు చెందిన గొల్లపల్లి రజినీ కుమార్తె గొల్లపల్లి రితిక బీటెక్ రెండో సంవత్సరం చదువుతోంది. ఇటీవల కళాశాలలో ఉండగా ఫిట్స్ రావడంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం రితిక ఐటీపీ అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్నట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ వ్యాధి చాలా అరుదుగా వస్తుందని, శరీరంలోని కీలక అవయవాల వద్ద రక్తస్రావం జరిగే ప్రమాదం ఉంటుందని వైద్యులు కుటుంబ సభ్యులకు తెలిపారు. రితిక చికిత్స కోసం కుటుంబ సభ్యులు ఇప్పటికే రూ.20 లక్షలకు పైగా ఖర్చు చేశారు. అయితే ఆర్థిక పరిస్థితులు సహకరించకపోవడంతో వారు సూర్య శ్రీ ట్రస్టును సంప్రదించారు. విషయం తెలుసుకున్న సూర్య శ్రీ ట్రస్టు సెక్రటరీ సర్దార్ భాష స్పందించి, ప్రవాస భారతీయుడు నాగమల్ల తాటి ఉదయ్ కిరణ్ సహకారంతో నేరుగా ఆసుపత్రికి వెళ్లి రితిక తల్లి గొల్లపల్లి రజినీకి రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రితిక కుటుంబ సభ్యులు సూర్య శ్రీ ట్రస్టు ప్రతినిధులకు, సహకరించిన ఉదయ్ కిరణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# జాతీయ సదస్సును జయప్రదం చేయండి

**సెప్టెంబర్ 9న వరంగల్‌లో సదస్సు**
**నూతన మండల కమిటీల నిర్మాణానికి పిలుపు**
**పొదిలి ఏబీఎమ్ గ్రౌండ్‌లో**
**ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల సమావేశం**



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 22)

సెప్టెంబర్ 9వ తేదీన తెలంగాణలోని వరంగల్‌లో నిర్వహించనున్న జాతీయ సదస్సును విజయవంతం చేయాలని మార్కాపురం జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్‌ఛార్జ్ జలదంకి నరశింగరావు మాదిగ పిలుపునిచ్చారు. శనివారం పొదిలి మండలంలోని ఏబీఎమ్ గ్రౌండ్‌లో ఎమ్మార్పీఎస్, ఎమ్ఎస్పీ వాటి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం వైభవంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జలదంకి నరశింగరావు మాట్లాడుతూ గ్రామ, మండల స్థాయిలలో సంఘం పూర్తి నిర్మాణాన్ని వేగవంతం చేయడంతో పాటు భవిష్యత్ పోరాట కార్యాచరణను సిద్ధం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే యువత భాగస్వామ్యంతో నూతన మండల కమిటీలను త్వరలోనే ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. యువత ఉన్నత విద్యను అభ్యసించినప్పుడే వర్గీకరణ ఫలితాలు,ఫలాలు పూర్తిస్థాయిలో అందుతాయని ఆయన పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై పోరాడేందుకు యువత ఉత్సాహంగా ముందుకు రావాలని ఆయన ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సురేష్, కిరణ్, నితిన్, బెంజిమెన్, అశోక్, రవి, లాజర్, నాగులు, రమేష్, ఎలీషాబాబు, అరోను, రాహుల్, జోసెఫ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతితోనే మానవాళి మనుగడ

## పొదిలిలో మానవత ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఘనంగా శాంతి ర్యాలీ

**మార్మోగిన శాంతి ముద్దు, విద్వేషం వద్దు నినాదాలు**
**పాల్గొన్న మున్సిపల్ కమిషనర్, మానవత ప్రతినిధులు, విద్యార్థులు**



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 22)

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఉదయం పొదిలి మండల మానవత శాఖ ఆధ్వర్యంలో బృహత్ శాంతి ర్యాలీ వైభవంగా జరిగింది. రథం రోడ్డులోని శివాలయం ప్రాంగణం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ చిన్న బస్టాండ్ మీదుగా పెద్ద బస్టాండ్ వరకు ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాలల యాజమాన్యాలు, కమిటీ సభ్యులు, స్థానిక మానవతావాదులు చేతుల్లో ప్లకార్డులు, జెండాలు ధరించి ప్రపంచ శాంతి వర్ధిల్లాలి.. శాంతి ముద్దు , విద్వేషం వద్దు అంటూ చేసిన నినాదాలతో పొదిలి పురవీధులు మార్మోగాయి. ఈ సందర్భంగా పొదిలి మున్సిపల్ కమిషనర్ రామ్మోహనరావు మాట్లాడుతూ పొదిలి ప్రాంతంలో మానవత సంస్థ సుదీర్ఘకాలంగా చేపడుతున్న బహుముఖ సామాజిక, సేవా కార్యక్రమాలను కొనియాడారు. సమాజ హితం కోసం ఇటువంటి సంస్థలు ముందంజలో ఉండటం అభినందనీయమన్నారు. అనంతరం మానవత జిల్లా అధ్యక్షుడు ముప్పల పార్థసారధి మాట్లాడుతూ సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొన్నప్పుడే మానవాళికి అభివృద్ధి, ప్రశాంతత సాధ్యమవుతాయని, ప్రపంచ శాంతి సాధనకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మానవత జిల్లా మాజీ అధ్యక్షుడు కాకునూరి యలమందారెడ్డి, చైర్మన్ కాటూరి పెదబాబు, కన్వీనర్ కల్లం వెంకట సుబ్బారెడ్డి, పొదిలి మండల అధ్యక్షుడు సోమిశెట్టి చిరంజీవి, కార్యదర్శి చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు, ఉపాధ్యక్షుడు భూమా సుమంత్, కోశాధికారి అశోక్ బండి, జిల్లా పరిశీలకులు కపురం శ్రీనివాసరెడ్డి, దాసరి గురు స్వామి, మోహన కృష్ణ, మామిడి వెంకటేశ్వర్లు, పలువురు మానవతావాదులు, పాఠశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నూజిల్లపల్లిలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నిర్బంధించిన దర్శి డిఎస్పి, అద్దంకి ఆర్డిఓలను సస్పెండ్ చేయాలి

**రాజ్యాంగ నిర్మాత విగ్రహ శంకుస్థాపన అడ్డుకున్న**
**అరాచక వాదులను అరెస్టు చేయాలి**
**అంబేద్కర్ విగ్రహంకు జరిగిన అవమానం పై విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి స్పందించాలి**
**దళిత నేత నీలం నాగేంద్రరావు**

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఆగస్టు 22)

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఇలాకైనా జె పంగులూరు తహసిల్దార్ కార్యాలయంలో రెండు వారాలుగా నిర్బంధించడం కూటమి ప్రభుత్వ కుల వ్యవస్థకు నిదర్శనమని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్ర ఆరోపించారు. శనివారం స్థానిక బంగ్లా రోడ్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం మాట్లాడుతూ విద్యుత్ శాఖ మంత్రిగా అద్దంకి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న గొట్టిపాటి రవికుమార్ ఇలాకాలో జె పంగులూరు మండలం నూజిలపల్లి గ్రామంలో ఎస్సీ మాల కులస్తులు ప్రభుత్వ డొంక పోరంబోకు భూమిలో రెండు వారాల క్రితం ఏర్పాటు చేసుకున్న అంబేద్కర్ విగ్రహాన్ని జె పంగులూరు తహసిల్దార్ సింగారావు పోలీసుల సహాయంతో తహసిల్దార్ కార్యాలయంలో నిర్బంధించారన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిందని దేశమంతా సంబరాలు జరుపుకున్న అగ్రకుల పార్టీలు పాలనలో ఉన్న దళితులకు భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి కూడా స్వాతంత్రం రాలేదని, ఈ అనాగరిక అగ్రకుల అహంకార చర్య అందుకు నిదర్శనమన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాలు ప్రపంచ దేశాలలో స్థాపిస్తున్న అంబేద్కర్ రాజ్యాంగ అమలవుతున్న భారతదేశంలో మాత్రం అంబేద్కర్‌ను అంటరానివాడిగా చూస్తూ కూటమి ప్రభుత్వం కుల వివక్షత పాటిస్తుందని అన్నారు అద్దంకి నియోజకవర్గంలో అనుమతి లేని ఎన్టీఆర్ వైయస్సార్ మరి అనేక మంది స్థానిక రాజకీయ నాయకుల విగ్రహాలు ఉన్నాయని అన్నారు. కేవలం అంబేద్కర్ విగ్రహాలకు అనుమతులు లేవని తెలుగుదేశం నాయకుల కనుసన్నలలో





అంబేద్కర్ విగ్రహాలకు కనీసం ఫ్లెక్సీలను కూడా కట్టకుండా అడ్డుకోవడం పోలీస్‌లచే అరెస్టులు చేయించడం దళిత వ్యతిరేక పాలనకు నిదర్శనం అని అన్నారు. అద్దంకి నియోజకవర్గంలో దళితుల 25 శాతం ఓటింగ్ కలిగి ఉన్నప్పటికీ అంబేద్కర్ విగ్రహాలకు అడ్డుకోవడం అంబేద్కర్‌ను అవమానించడం పై అద్దంకి నియోజకవర్గ ప్రజలు ఆలోచించాలన్నారు. అద్దంకిలో ఇటీవల జరిగిన గ్రానైట్ వ్యాపారుల సిండికేట్ విందులో పాల్గొని గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన పోలీస్ అధికారుల పాత్ర పై వారం తర్వాత స్పందించిన తాను, ప్రమాణం చేసిన అంబేద్కర్ రాజ్యాంగం మంత్రిగా ప్రమాణం చేసిన గొట్టిపాటి తన నియోజకవర్గంలో నూజిల్లపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని పోలీసులు అధికారులచే అరెస్టు చేయించి జె పంగులూరు తహసిల్దార్ కార్యాలయంలో నిర్బంధించడం గొట్టిపాటి భూస్వామ్య విధానానికి నిదర్శనమన్నారు. ఈ ఘటనకు ముందు జె పంగులూరు మండలం నూజిలపల్లి గ్రామముకి వెళ్లి అంబేద్కర్ విగ్రహం, ఆర్చి ఏర్పాటు స్థలాన్ని దళితులతో కలిసి నీలం నాగేంద్ర పరిశీలించారు. అంతకు ముందే హడావుడిగా మొక్కుబడిగా దర్శి డిఎస్పి బాలమురళీకృష్ణ, అద్దంకి ఆర్డిఓ విజయ్ జ్యోతి కుమారి నూజిల్లపల్లి వచ్చి సర్వే నెంబరు 133 ను పరిశీలించి ఆక్రమణ స్థలాన్ని మార్కింగ్ చేసి వెళ్లారు గాని మంత్రికి భయపడి తన నిర్ణయాన్ని ప్రకటించలేదన్నారు. నూజిల్లపల్లిలో అంబేద్కర్ ఏర్పాటు విషయంలో సోమవారం కలెక్టర్‌ను ఘెరావ్ చేస్తామని నీలం నాగేంద్ర హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ప్రధాన కార్యదర్శి కాకుమాను రవి, జెఎస్‌సి నాయకులు శామ్యూల్ రాజు, మాల మహానాడు నాయకులు ఏ కిరణ్ కుమార్, యానాది సంఘం నాయకులు ఆదినారాయణ, రహిమాన్, ఆదినారాయణ, జ్యోతి, రోశయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు ఛానల్ పై రాజకీయ రాద్ధాంతం వద్దు

**నిర్మాణం పై ప్రభుత్వానిది స్పష్టమైన వైఖరి**
**ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృషితో ముందుకు సాగుతున్న పనులు**
**జగన్ హయాంలో కలం పోటుతో రద్దైన ప్రాజెక్టు.. నిజం కాదా అని ప్రశ్న**
**ద్వంద్వ వైఖరి వీడాలని వైసీపీ నేతలకు టీడీపీ నేతల హితవు**
**ఐదేళ్లూ మిన్నకుండి.. ఇప్పుడు దీక్షల ముసుగులో వైసీపీ నేతలు**
**మొదటి దశలో తొండివాగు వరకు.. రెండో దశలో పర్చూరువాగు వరకు నిర్మాణం**
**రైతుల సాగు, తాగునీటి శ్రేయస్సే లక్ష్యంగా సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే ఏలూరి కృషి**
**స్వార్థ రాజకీయాలకు తావివ్వబోమని టీడీపీ నేతల హెచ్చరిక**



(షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఆగస్టు 22)

పర్చూరు ప్రజల చిరకాల వాంఛ గుంటూరు ఛానల్‌ను ఎన్డీఏ ప్రభుత్వంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారధ్యంలో చేసేందుకు కృతనిశ్చయంతో ఉందని తెలుగుదేశం పార్టీ పర్చూరు మండల అధ్యక్షుడు కొల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర మైనారిటీ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ షంషుద్దీన్ లు పేర్కొన్నారు. శనివారం పర్చూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నాలుగైదు దశాబ్దాలుగా కొల్ల రాజమోహన్‌రావు నేతృత్వంలో సాగిన ఈ పోరాటానికి 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే ఏలూరి సారధ్యంలో కార్యరూపం దాల్చిందన్నారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చొరవతో రాజమోహన్‌రావును సంప్రదించి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారంతో రూ.275 కోట్ల తో పరిపాలన అనుమతులు, టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి మెగా కంపెనీకి ప్రాజెక్టు అప్పగించారని గుర్తు చేశారు. అయితే 2019లో ప్రభుత్వం మారటంతో ప్రాజెక్టు మధ్యలోనే నిలిచిపోయింది. అధికారంలో లేకున్నా ఎమ్మెల్యే సాంబశివరావు పట్టువీడక ప్రతిపక్షంలో ఉండి పోరాడారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి దశలో అనుమతులు తెచ్చి పనులు ప్రారంభించారు. ప్రస్తుతం రెండో దశలో పర్చూరు వరకు పొడిగించేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గుంటూరు ఛానల్‌పై సాగుతున్న అసత్య ప్రచారం తగదన్నారు.

**రద్దు వాస్తవం కాదా అని ప్రశ్న**

మండల అధ్యక్షుడు ఫ్యాక్టరీ శ్రీనివాసరావు మాట్లాడుతూ 2014-19లో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో గుంటూరు ఛానల్‌కు అనుమతులు తెచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం వైసీపీ నేతలు... రాజకీయ స్వార్థం కోసం... ప్రజల కోసం పనిచేస్తున్న కొల్లా రాజమోహన్‌రావును అడ్డం పెట్టుకుని తమ మనుగడ కోసం ప్రయత్నిస్తున్నారని, అయితే పర్చూరు ప్రాంతంలో ఏ పని జరగాలన్నా అది సాంబశివరావు వల్లే సాధ్యమని ప్రజలకు స్పష్టంగా తెలుసని అన్నారు. కచ్చితంగా 2029లోపు ప్రాజెక్టు పూర్తి చేసి పర్చూరు ప్రాంత ప్రజలందరికీ సాగు, తాగునీరు అందించేందుకు ప్రభుత్వం, ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని తెలిపారు.

**'గత ఐదేళ్లు ఏం చేశారు' అని నిలదీత**

రాష్ట్ర మైనార్టీ ఆర్థిక సంస్థ డైరెక్టర్ శంషుద్దీన్ మాట్లాడుతూ, రాజమోహన్‌రావుకు తెలియకుండానే వైసీపీ నేతలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. రైతు కోసం పని చేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి చేస్తున్న కృషి బాధ్యతను రాజ మోహన్ రావు అర్థం చేసుకోవాలన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ నాయకులు రైతుల కోసం ఏం చేశారని ప్రశ్నించిన ఆయన, తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడూ రైతు పక్షపాతేనని, సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే ఏలూరికి రైతుల పట్ల అపారమైన గౌరవం ఉందని అన్నారు. మొదటి దశ కింద పాలపర్తి నుంచి తొండివాగు వరకు అనుమతులు వచ్చాయని, రెండో దశలో పర్చూరు వరకు పొడిగింపు కోసం కృషి జరుగుతోందని, దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. రైతు కోసం రైతు శ్రేయస్సు కోసం పనిచేసే ఎమ్మెల్యే ఏలూరి రైతులకు అండగా ఉంటారని పేర్కొన్నారు. గత ఐదేళ్లు మిన్నకుండి ఇప్పుడు దీక్షల పేరుతో ఇంటింటికీ తిరుగుతున్న వైసీపీ నేతలకు ఆ రోజుల్లో పోరాడిన తమపైనే కేసులు పెట్టారని గుర్తుచేశారు.

**'ఆధారం లేకుండా బురద చల్లొద్దు'**

టీడీపీ నేత కొరిటాల సురేష్ మాట్లాడుతూ 2014-19లో టెండర్లు పిలిచినా, జగన్ హయాంలో గుంటూరు ఛానల్ రద్దైన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అప్పట్లో రాజమోహన్‌రావు చేసిన ఆందోళనలో టీడీపీ నేతలను పోలీసులు అరెస్టు చేసినా పోరాడిన చరిత్ర తమదని, అప్పుడు వైసీపీ నేతలు ఎందుకు పోరాడలేదని నిలదీశారు. గుంటూరు ఛానల్ పై అసత్య ప్రచారం చేస్తున్నారని, ఇది సరిదిద్దుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

**చిట్టచివరి ప్రాంతానికి నీరు అందించాలి**

పర్చూరు ఎస్సీ సెల్ నాయకుడు అబ్రహం మాట్లాడుతూ తమది చిట్టచివరి ప్రాంతం కావడంతో నీరందడం కష్టమని, గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగించాలని చిరకాలంగా పోరాటం సాగుతోందని చెప్పారు. 2014లో నిధులు కేటాయించిన ఈ ప్రాజెక్టు 2024లో కూటమి ప్రభుత్వం రాకతో తొండివాగు వరకు పొడిగించారని, రెండో దశలో పర్చూరువాగు వరకు అనుమతుల కోసం చివరి దశలో ఉండగా వైసీపీ నేతలు క్రెడిట్ కోసం టెంట్లు వేసి దీక్షలు చేస్తున్నారని విమర్శించారు. నిధులు, పరిపాలన అనుమతులు, టెండర్ల ప్రక్రియ పూర్తయిన తర్వాతే ప్రాజెక్టుకు కార్యరూపం వస్తుందని, ఈ చివరి దశలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృషి వల్లే ఇది సాధ్యమైందని వైసీపీ నేతలు గుర్తించాలని కోరారు. ఈ సమావేశంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆధునిక బోధనతోనే విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపు

**మారుతున్న కాలానికి అనుగుణంగా**
**ఉపాధ్యాయులు బోధనా విధానాలు మార్చుకోవాలి**
**బోధనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వాడకం పెరగాలి**
**క్లస్టర్ సమావేశంలో**
**జిల్లా విద్యాశాఖాధికారి సామా సుబ్బారావు స్పష్టం**



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 22)

విద్యార్థుల సర్వాంగీణ వికాసానికి, వారిలో సృజనాత్మక ఆలోచనలు పెంపొందించడానికి ఉపాధ్యాయులు సాంప్రదాయ పద్ధతులకు స్వస్తి చెప్పి ఆధునిక బోధనా ధోరణులను అలవర్చుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి సామా సుబ్బారావు పిలుపునిచ్చారు. పొదిలి, కొనకనమిట్ల మండలాల పరిధిలోని బయాలజీ, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుల క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధనా నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ, నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి వైపు అడుగులు వేయాలని ఈ సందర్భంగా డిఈఓ స్పష్టం చేశారు. సమావేశంలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ని తరగతి గది బోధనలో ఉపయోగించి పాఠాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా చెప్పాలని, 6, 7, 8 తరగతుల నూతన పాఠ్యాంశాలపై పూర్తి క్లారిటీ తెచ్చుకోవడంతో పాటు, సబ్జెక్టు రిసోర్స్ పర్సన్లతో గ్రూప్ డిస్కషన్లు నిర్వహించి విద్యార్థుల అభ్యసన లోపాలు, క్లిష్టమైన భావనలను అధిగమించాలని నిర్ణయించారు. గత విద్యా సంవత్సరం 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలను పాఠశాలల వారీగా సమీక్షించి, ఈ ఏడాది మరింత మెరుగైన ఫలితాల సాధనకు ఇప్పటినుంచే ప్రణాళికలు రూపొందించాలనీ, విద్యాసంవత్సరం ఆరంభ ఎన్రోల్మెంట్ డ్రైవ్‌ను వేగవంతం చేయడంతో పాటు, ఎక్కువ రోజులు బడికి రాని విద్యార్థుల సమాచారాన్ని సేకరించి వారు తిరిగి బడికి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. బోధనా విధుల్లో నాణ్యత ప్రమాణాలు పెంచడానికి క్లస్టర్ స్థాయి కాంప్లెక్స్ సమావేశాలు ఒక వేదికగా ఉపయోగపడాలని డీఈఓ ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ చైర్మన్ షేక్ కరీమున్ బి, పొదిలి మండల విద్యాశాఖ అధికారి బాదం వెంకటేశ్వర రెడ్డి, టి నాగలక్ష్మి, బయాలజీ రిసోర్స్ పర్సన్ ఎం రామాంజనేయులు, షేక్ పీరా అహ్మద్, ఫిజికల్ సైన్స్ రిసోర్స్ పర్సన్లు పి అరుణ శ్రీ, మహమ్మద్ అలీ, పొదిలి కాంప్లెక్స్ సిఆర్ఎంటి కిరణ్మయితో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.